అక్షర కలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా,జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 93962 18955

epaper. aksharakalam. com

# అక్షర కలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

సంపుటి : 19 సంచిక : 190 | 08-10-2026 గురువారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 8 వెల : రూ.1.00


2 లో..

## రాహుల్ గాంధీ సర్‌ప్రైజ్ ట్రిక్..

# పోలీసుల ప్లాన్‌ను ఎలా మార్చారు..

ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ అంశంపై ఎన్నికల సంఘాన్ని కలిసేందుకు ప్రతిపక్ష ఎంపీలు చేపట్టిన మార్చ్‌ను ఢిల్లీ పోలీసులు అడ్డుకున్నారు. ప్రతిపక్ష ఎంపీలను అరెస్ట్ చేసి తీసుకెళ్లిపోతే నిరసన అక్కడితో ముగిసిపోతుందని భావించారు. అయితే ఆ సమయంలో రాహుల్ గాంధీ అనూహ్యంగా వ్యవహరించారు. దీంతో సాధారణ మార్చ్ కాస్తా గంటల తరబడి సాగిన ధర్నాగా మారింది. మొదట రాహుల్ గాంధీతో పాటు ప్రతిపక్ష ఎంపీలు పార్లమెంట్ నుంచి ఎన్నికల సంఘం కార్యాలయం వైపు మార్చ్ ప్రారంభించారు. పోలీ సులు మార్గమధ్యంలో భారీ బారికేడ్లు ఏర్పాటు చేసి వారిని అడ్డుకున్నారు. పలువురు ప్రతి పక్ష నేతలను అదుపులోకి తీసుకుని బస్సులోకి ఎక్కించారు. ప్రియాంక కూడా బస్సు ఎక్కి కూర్చున్నారు. అయితే రాహుల్ గాంధీ అక్కడితో నిరసనను ఆపెయ్యాలని అనుకోలేదు.

## నా లక్ష్యం 100 ఎఫ్ఐఆర్‌లు.. వాటిని

# మెడల్స్‌గా భావిస్తా..



- తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌పై స్పందించిన రాహుల్ గాంధీ
- తనపై ఇప్పటికే 45 ఎఫ్ఐఆర్‌లు ఉన్నాయని వెల్లడి
- 'ఇండియా' కూటమి ఎంపీలతో ఖర్గే భోజన సమావేశం
- ఈసీపై పోరాటాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయం
- భేటీ అనంతరం జంతర్ మంతర్‌లో నిరసనకు విపక్షాలు సిద్ధం



**నిన్న ఈసీ కార్యాలయం ముట్టడి నేపథ్యంతో తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను తేలిగ్గా తీసుకున్న కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, తన లక్ష్యం 100 ఎఫ్ఐఆర్‌లు అని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎన్ని ఎఫ్ఐఆర్ లు నమోదు చేసుకున్నా తానేమీ వెనుకంజ వేయబోనని, ఆ కేసులను మెడల్స్ గా భావిస్తానని అన్నారు. సీఈసీ పదవికి జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాల్సిందేనని పునరుద్ఘాటించారు.**

**కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆధ్వర్యంలో నేడు జన్‌పథ్‌లోని సాగర్ రత్న రెస్టారెంట్‌లో విపక్ష ఎంపీల భోజన సమావేశం జరిగింది.**

ఈ సందర్భంగా ఖర్గే మాట్లాడుతూ.. దేశంలో ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తున్నారని, 'ఓట్ల దొంగతనం' అంశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తామని స్పష్టం చేశారు. ఇదే సమావేశంలో ఆర్జేడీ ఎంపీ మనోజ్ ఝా మాట్లాడుతూ.. 'ఇది లంచ్ మాత్రమే కాదు, ఒక లాంచ్ కూడా కావచ్చు' అని చమత్కరించారు. కాగా, మంవారం 'ఓట్ల దొంగతనం' జరిగిందంటూ చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నిన్న విపక్ష ఎంపీలు ఎన్నికల సంఘం కార్యాలయానికి ర్యాలీగా వెళ్లేందుకు ప్రయత్నించారు. పోలీసులు వారిని అడ్డుకోవడంతో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా సహా పలువురు నేతలు ఆకాశవాణి భవన్‌లోకి ప్రవేశించి సుమారు 8 గంటల పాటు బైఠాయించారు. అనుమతి లేకుండా భవనంలోకి ప్రవేశించినందుకు పోలీసులు వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ ఎఫ్ఐఆర్‌పై స్పందిస్తూ రాహుల్ గాంధీ, "నాపై ఇప్పటికే 45 ఎఫ్ఐఆర్‌లు ఉన్నాయి. నా లక్ష్యం 100" అని తేలికగా వ్యాఖ్యానించారు. భోజన భేటీ అనంతరం, ఎంపీలందరూ జంతర్ మంతర్ వద్ద నిరసన తెలిపేందుకు సిద్ధంగా ఉన్న బస్సుల్లో బయలుదేరారు. మోదీ, అమిత్ షా, మోహన్ భగవత్, జ్ఞానేశ్ కుమార్ కలిసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని రాహుల్ ఆరోపించారు. ఈ పరిణామాల నేపథ్యంలో, పోలీసులు జంతర్ మంతర్, ఎన్నికల సంఘం కార్యాలయం వైపు వెళ్లే మార్గాల్లో భారీగా బారికేడ్లు ఏర్పాటు చేసి భద్రతను కట్టుదిట్టం చేశారు.


2

సీఈసీ, ఈసీల

## నియామకాలపై భిన్న తీర్పులు.. పరిశీలనకు సుప్రీంకోర్టు అంగీకారం

ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ), ఎన్నికల కమిషనర్ల (ఈసీ) నియామకాలపై సెప్టెంబర్ 23న వెలువడిన భిన్న తీర్పులను పరిశీలించేందుకు సుప్రీం కోర్టు ఈరోజు అంగీకరించింది. సీఈసీ, ఈసీల నియామకాలకు సంబంధించిన 2023 నాటి చట్టంపై కోర్టులో దాఖలైన పిటిషన్లపై ఐదుగురు న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనం విచారణ జరపాలా.. వద్దా? అనే విషయంపై గత నెల 23న జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ సతీశ్ చంద్ర శర్మ భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశారు.

## యాదాద్రి పవర్ ప్లాంట్

# పాపం ఎవరిది..

**హరీశ్ రావుపై డిప్యూటీ సీఎం భట్టి ఫైర్**


2

ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ పెరిగిందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. పీక్ డిమాండ్ 19, 892 మెగావాట్స్‌కు పెరిగిందని.. అయినా కోతలు లేకుండా విద్యుత్ సరఫరా చేస్తున్నామని చెప్పారు. అభినందించాల్సింది పోయి కొందరు అదే పనిగా విమర్శిస్తున్నారని.. అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.


2

మూసీ రివర్‌ఫ్రంట్‌లో భారీ అభివృద్ధి పనులు..

## రూ.1,108 కోట్లకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

మూసీ రివర్‌ఫ్రంట్‌లో భారీ అభివృద్ధి పనులకు తెలంగాణ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మంచిరేవుల ఓంకారేశ్వర స్వామి ఆలయ సముదాయ అభివృద్ధితో పాటు ఆరు లేన్ల రహదారి నిర్మాణానికి కలిపి రూ.1,108.27 కోట్లకు ప్రభుత్వం పరిపాలనా అనుమతులను జారీ చేసింది.

## నాపై 45 ఎఫ్ఐఆర్‌లు.. ఒక్కో

# కేసు ఒక్కో మెడల్: రాహుల్ గాంధీ



తనపై ఇప్పటివరకు 45 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయని, వాటిలో ప్రతి ఒక్కదాన్నీ తాను మెడల్‌గా భావిస్తానని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా ప్రతిపక్ష కూటమి చేపట్టిన నిరసనల నేపథ్యంలో రాహుల్ మాట్లాడారు. తనపై నమోదైన కేసులకు తాను భయపడబోనని చెప్పారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని అక్టోబర్ 6న పార్లమెంట్ నుంచి ఎన్నికల సంఘం ప్రధాన కార్యాలయం వైపు మార్చ్ చేపట్టారు.

2

## యూపీఐ ఛార్జీల వల్ల లావాదేవీలు తగ్గవు: ఆర్బీఐ గవర్నర్ కీలక వ్యాఖ్యలు..



## ఢిల్లీని కుదిపేసిన భూకంపం.. పలు ప్రాంతాల్లో ప్రకంపనలు

2


# రాహుల్ గాంధీ సర్‌ప్రైజ్ ట్రిక్.. పోలీసుల ప్లాన్‌ను ఎలా మార్చారు..

ఇంటర్నెట్ డెస్క్:

ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ అంశంపై ఎన్నికల సంఘాన్ని కలిసేందుకు ప్రతిపక్ష ఎంపీలు చేపట్టిన మార్చ్‌ను ఢిల్లీ పోలీసులు అడ్డుకున్నారు. ప్రతిపక్ష ఎంపీలను అరెస్ట్ చేసి తీసుకెళ్లిపోతే నిరసన అక్కడితో ముగిసిపోతుందని భావించారు. అయితే ఆ సమయంలో రాహుల్ గాంధీ అనూహ్యంగా వ్యవహరించారు. దీంతో సాధారణ మార్చ్ కాస్తా గంటల తరబడి సాగిన ధర్నాగా మారింది. మొదట రాహుల్ గాంధీతో పాటు ప్రతిపక్ష ఎంపీలు పార్లమెంట్ నుంచి ఎన్నికల సంఘం కార్యాలయం వైపు మార్చ్ ప్రారంభించారు. పోలీసులు మార్గమధ్యంలో భారీ బారికేడ్లు ఏర్పాటు చేసి వారిని అడ్డుకున్నారు. పలువురు ప్రతిపక్ష నేతలను అదుపులోకి తీసుకుని బస్సులోకి ఎక్కించారు. ప్రియాంక కూడా బస్సు ఎక్కి కూర్చున్నారు. అయితే రాహుల్ గాంధీ అక్కడితో నిరసనను ఆపెయ్యాలని అనుకోలేదు. బారికేడ్ ఎక్కి, ఎన్నికల సంఘం కార్యాలయానికి సమీపంలోని ఆకాశవాణి భవన్ ప్రాంగణంలోకి వెళ్లారు. రాహుల్ సూచన మేరకు ప్రియాంక కూడా అక్కడికి వచ్చారు. ఆ తర్వాత మిగిలిన ఎంపీలు కూడా అక్కడకు చేరుకున్నారు. ఆ ప్రదేశం ఎన్నికల సంఘం కార్యాలయానికి సుమారు 200 మీటర్ల దూరంలో ఉంది. ప్రతిపక్ష ఎంపీలు అక్కడే నిరసన కొనసాగించారు. రాహుల్ అనూహ్య నిర్ణయంతో ఒక సాధారణ మార్చ్ కాస్తా ఎనిమిది నుంచి తొమ్మిది గంటలపాటు కొనసాగిన స్టాండ్‌ఆఫ్‌గా మారింది. దాదాపు తొమ్మిది గంటల తర్వాత పోలీసులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా సహా పలువురు నేతలను అక్కడి నుంచి తొలగించి అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని విడుదల చేశారు.

# సీఈసీ, ఈసీల నియామకాలపై భిన్న తీర్పులు.. పరిశీలనకు సుప్రీంకోర్టు అంగీకారం

ఇంటర్నెట్ డెస్క్:

ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ), ఎన్నికల కమిషనర్ల (ఈసీ) నియామకాలపై సెప్టెంబర్ 23న వెలువడిన భిన్న తీర్పులను పరిశీలించేందుకు సుప్రీం కోర్టు ఈరోజు (బుధవారం) అంగీకరించింది. సీఈసీ, ఈసీల నియామకాలకు సంబంధించిన 2023 నాటి చట్టంపై కోర్టులో దాఖలైన పిటిషన్లపై ఐదుగురు న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనం విచారణ జరపాలా.. వద్దా? అనే విషయంపై గత నెల 23న జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ సతీశ్ చంద్ర శర్మ భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఈ అంశాన్ని ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనం విచారించాలని జస్టిస్ దీపాంకర్ దత్తా అభిప్రాయపడితే, దీనిపై ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం విచారణ జరపాలని జస్టిస్ శర్మ అభిప్రాయపడ్డారు. భిన్న తీర్పుల నేపథ్యంలో తగిన ధర్మాసనం ఏర్పాటు కోసం పిటిషనర్లు సీజేఐ దగ్గరకు వెళ్లారు. ఈ సందర్భంగా పిటిషన్‌ను పరిశీలించి, సరైన నిర్ణయం తీసుకుంటామని సీజేఐ సూర్యకాంత్ వెల్లడించారు.

# యాదాద్రి పవర్ ప్లాంట్ పాపం ఎవరిది..

## హరీశ్ రావుపై డిప్యూటీ సీఎం భట్టి ఫైర్

హైదరాబాద్,

ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ పెరిగిందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. పీక్ డిమాండ్ 19, 892 మెగావాట్స్‌కు పెరిగిందని.. అయినా కోతలు లేకుండా విద్యుత్ సరఫరా చేస్తున్నామని చెప్పారు. అభినందించాల్సింది పోయి కొందరు అదే పనిగా విమర్శిస్తున్నారని.. అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రాన్ని అప్రతిష్ఠ పాలు చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. పదేళ్లు మంత్రిగా ఉన్న హరీశ్‌రావు ఇలా మాట్లాడటం సరికాదని విమర్శించారు. జెన్‌కో(+జుచీజూ), ట్రాన్స్‌కో(౧=చీూజూ)ను ప్రైవేటుపరం చేస్తారని కొందరు రాస్తున్నారని.. దాన్ని మరికొందరు ప్రచారం చేస్తున్నారన్నారు. తెలంగాణ మీద ప్రేమ ఉంటే నష్టం చేసే ప్రచారం మానాలని హితవుపలికారు. విద్యుత్ సరఫరాపై ప్రతిపక్షాలు బురదజల్లి రాజకీయ లబ్ధిపొందాలని చూస్తున్నారని విమర్శించారు. వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలన్నారు. తమకు రాజకీయాల లబ్ధి కంటే రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు ముఖ్యమని స్పష్టం చేశారు.

### ఆ పాపం ఎవరిది..

యాదాద్రి పవర్ ప్లాంట్ భారం పాపం ఎవరిదని భట్టి ప్రశ్నించారు. ఎక్కడైనా కోల్ లింకేజి చేసుకుని థర్మల్ పవర్ ప్లాంట్ పెడతారని.. సింగరేణి నుంచి కోల్ సరఫరా చేయిస్తామని చెప్పి యాదాద్రి ప్లాంట్ మొదలు పెట్టారని గత ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. కానీ దానికి కావాల్సిన +9 కోల్ సింగరేణి వద్ద లేదని అన్నారు. అయినా తప్పుడు సమాచారం ఇచ్చి ప్రాజెక్ట్ మొదలు పెట్టారని ఆరోపించారు. యాదాద్రికి ప్రతి ఏటా 14 మిలియన్ టన్నుల కోల్ అవసరమని.. 7 మిలియన్ టన్నుల కోల్ సింగరేణి నుంచి సరఫరా చేస్తామని ఎంఓయూ చేశారని గుర్తుచేశారు. మరో 50శాతం కోల్ ఇంపోర్ట్ చేసుకుంటామని అన్నారని తెలిపారు. 2023 వరకు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణి నుంచి కోల్ తేలేదని.. ఇంపోర్ట్ చేసుకోలేదని వ్యాఖ్యానించారు. 2022 ఏప్రిల్‌లో మొత్తం కోల్ మళ్లీ సింగరేణి నుంచే సరఫరా చేస్తుందని మరో అగ్రిమెంట్ చేశారని గుర్తుచేశారు. అసలు సింగరేణి వద్ద యాదాద్రి ప్లాంట్‌కు అవసరమైన +9 కోల్ లేనేలేదని.. కోల్ లేకుండా యాదాద్రి ప్లాంట్ కట్టి వదిలేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### ప్రజలకు లాభం చేశారా?.. నష్టమా?

యాదాద్రి కారణంగా రూ.40వేల కోట్ల అదనపు భారం పడుతోందని భట్టి తెలిపారు. 'మీరు వేసిన భారం ప్రజలపై పడుతోంది. మీరు ప్రజలకు లాభం చేశారా? నష్టం చేశారా? ఇన్ని తప్పులు చేసి యాదాద్రి ముందుకు వెళ్లి ధర్నా చేస్తాం అంటే ఏమనాలి. మాకు ప్లానింగ్ ఉంది కాబట్టే మణుగూరు వద్ద ఇంకో ప్లాంట్ పెట్టాం. 89.6 మిలియన్ యూనిట్ల విద్యుత్ థర్మల్ పవర్ ఉత్పత్తి చేశాం. హరీశ్ రావు నోరుందని అడ్డగోలుగా అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు' అంటూ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

### హరీశ్‌కు ఛాలెంజ్

బొగ్గు లేకుండా యాద్రాద్రి ప్లాంట్ కట్టింది నిజం కాదా అని మాజీ మంత్రి హరీశ్ రావుకు ఉపముఖ్యమంత్రి సవాల్ చేశారు. బొగ్గు లింక్ చేసి ఉంటే ప్లాంట్ ఎందుకు నడవదని నిలదీశారు. కాగితాలపై అన్నీ అబద్ధాలు రాసి వెళ్లారని మండిపడ్డారు. 2014-24 మధ్య 14 కోల్ బ్లాక్స్ మూతపడ్డాయని.. దాంతో ఉత్పత్తి సామర్థ్యం భారీగా తగ్గిందని చెప్పారు. సింగరేణి టెండర్‌కు వెళ్లకుండా అడ్డుకున్నారని.. సింగరేణిని అనేక ఇబ్బందులు పెట్టారని ఫైర్ అయ్యారు. సింగరేణి కోల్ సరఫరా పబ్లిక్ హియరింగ్‌పై కొందరు ఎన్జీటీకి వెళ్తే ఏం ప్రయత్నం చేశారని హరీశ్‌ను ప్రశ్నించారు. తాము వచ్చాక కోల్ సరఫరా చేసి మూడు యూనిట్లును ప్రారంభించినట్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్

- దేశం చిన్న లక్ష్యాలతో సంతృప్తి చెందకూడదు
- భారీ ఆశయాలతో ముందుకు సాగాల్సిన సమయం ఇదే
- ప్రపంచంలోని టాప్-3 ఆర్థిక వ్యవస్థల్లో భారత్‌ను నిలపడం
- ఆత్మనిర్భర్ భారత్‌ను నిర్మించడం
- ప్రపంచ తయారీ కేంద్రంగా ఎదగడం
- ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇవ్వడం
- 25 ఏళ్ల పాలనపై ప్రధాని మోదీ ప్రసంగం..



న్యూఢిల్లీ:

దేశ అభివృద్ధి లక్ష్యాలకు మరింత ఊపునిచ్చేలా ప్రధాని నరేంద్ర మోదీ కొత్త నినాదాన్ని ఇచ్చారు. 'మనం సాధిస్తాం' అనే సంకల్పంతో భారత్‌ను 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలని ఆయన పిలుపునిచ్చారు. తన 25 ఏళ్ల ప్రజా సేవ పూర్తయిన సందర్భంగా బుధవారం న్యూఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇండోర్ స్టేడియంలో మోదీ ప్రసంగించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలు, భారత్ లక్ష్యాలను ఆయన ప్రస్తావించారు. దేశం చిన్న లక్ష్యాలతో సంతృప్తి చెందకూడదని, భారీ ఆశయాలతో ముందుకు సాగాల్సిన సమయం ఇదేనని ప్రధాని మోదీ అన్నారు. ఈ మేరకు ఐదు కీలక లక్ష్యాలను ప్రకటించారు. ప్రపంచంలోని టాప్-3 ఆర్థిక వ్యవస్థల్లో భారత్‌ను నిలపడం, ఆత్మనిర్భర్ భారత్‌ను నిర్మించడం, ప్రపంచ తయారీ కేంద్రంగా ఎదగడం, ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇవ్వడం, అంతరిక్షంలో మానవుడిని అడుగుపెట్టించడం తమ ప్రధాన సంకల్పాలని ప్రధాని తెలిపారు. మోదీ ఒక్కో లక్ష్యాన్ని ప్రస్తావించిన ప్రతిసారీ సభలోని ప్రజలు, కార్యకర్తలు 'మనం సాధిస్తాం' అంటూ ఉత్సాహంగా స్పందించారు. కాగా, ఈ ఉత్సాహం దేశ ఆత్మవిశ్వాసానికి ప్రతీకగా నిలిచిందని మోదీ పేర్కొన్నారు. కరోనా మహమ్మారి, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, మధ్యప్రాచ్య సంక్షోభం వంటి ప్రపంచ సవాళ్ల మధ్య భారత్ ఆర్థికంగా స్థిరంగా ముందుకు సాగిందని ప్రధాని చెప్పారు. గతంలో సంక్షోభం వస్తే భారత ఆర్థిక వ్యవస్థపై ఆందోళన ఉండేదని, ఇప్పుడు భారత్ స్థైర్యం గురించి ప్రపంచం మాట్లాడుతోందన్నారు. మరోవైపు, తయారీ రంగాన్ని బలోపేతం చేసి, దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గిస్తూ ఆర్థిక శక్తిని పెంచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ఐదు లక్ష్యాల ద్వారా 2047 నాటికి వికసిత్ భారత్ సాధించడమే అంతిమ లక్ష్యమని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

# మూసీ రివర్‌ఫ్రంట్‌లో భారీ అభివృద్ధి పనులు.. రూ.1,108 కోట్లకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

హైదరాబాద్,

మూసీ రివర్‌ఫ్రంట్‌లో భారీ అభివృద్ధి పనులకు తెలంగాణ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మంచిరేవుల ఓంకారేశ్వర స్వామి ఆలయ సముదాయ అభివృద్ధితో పాటు ఆరు లేన్ల రహదారి నిర్మాణానికి కలిపి రూ.1,108.27 కోట్లకు ప్రభుత్వం పరిపాలనా అనుమతులను జారీ చేసింది. ఈ మేరకు ద్వారా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.మంచిరేవులలో ఓంకారేశ్వర స్వామి ఆలయ సముదాయ అభివృద్ధి పనులకు రూ.948.65 కోట్లను ప్రభుత్వం కేటాయించింది. ఆలయ సముదాయంలో రాజగోపురాలు, యాగశాల, పుష్కరిణి తదితర నిర్మాణాలు చేపట్టనున్నారు. అలాగే ఆరు లేన్ల రహదారి నిర్మాణానికి మరో రూ.159.62 కోట్లు కేటాయించింది. 30 మీటర్లు.. 100 అడుగుల వెడల్పుతో ఆరు లేన్ల రోడ్డును నిర్మించనున్నారు. ఇస్తానా విల్లాస్ నుంచి కీర్తి వెస్ట్‌విండ్ విల్లాస్ వరకు సుమారు 2.50 కిలోమీటర్ల మేర రహదారిని నిర్మించనున్నారు. ఈ ఆరు లేన్ల రహదారి గ్రేహౌండ్స్, యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ప్రాంతాలకు అనుసంధానం కానుంది. అలాగే మూసీ రివర్‌ఫ్రంట్ రోడ్ నెట్‌వర్క్‌తో ఓంకారేశ్వర ఆలయ సముదాయానికి మెరుగైన కనెక్టివిటీ కల్పించనున్నారు.

### మరో కీలక నిర్ణయం

మూసీ ప్రాజెక్ట్‌లో తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. మంచిరేవుల ఓంకారేశ్వర ఆలయ అభివృద్ధికి టెక్నికల్ కమిటీని ఏర్పాటు చేసింది. రూ.700 కోట్ల ఆలయ ప్రాజెక్ట్‌కు టెక్నికల్ కమిటీ సాంకేతిక మార్గదర్శకత్వం అందించనుంది. డిజైన్లు, డీపీఆర్‌లు, రేట్లు, టెండర్లపై కమిటీకి కీలక బాధ్యతలు అప్పగించారు. దీనికి సంబంధించి సర్కార్ +.ా.ౕ.చీశీ.929ను జారీ చేసింది. ఈ కమిటీలో ఆర్ అండ్ బీ ఇంజనీర్ ఇన్ చీఫ్- కమిటీ చైర్మన్‌గా వ్యవహరిస్తారు. పబ్లిక్ హెల్త్ ఇంజనీర్ ఇన్ చీఫ్- కో-చైర్మన్‌గా, అలాగే వీ=ఐజూ చీఫ్ ఇంజనీర్-కన్వీనర్‌గా వ్యవహరించనున్నారు. ఎండోమెంట్స్ చీఫ్ ఇంజనీర్, ఆలయ ఆర్కిటెక్చర్ నిపుణుడు డా.ఈ.శివనాగిరెడ్డి, ఫైనాన్స్ శాఖ అదనపు కార్యదర్శి ఈ కమిటీలో సభ్యులుగా ఉండనున్నారు.

# యూపీఐ ఛార్జీల వల్ల లావాదేవీలు తగ్గవు: ఆర్బీఐ గవర్నర్ కీలక వ్యాఖ్యలు..

ఇంటర్నెట్ డెస్క్:

యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (ఖూ×) లావాదేవీలపై కొత్తగా తీసుకురానున్న వ్యాపారి రుసుముల ప్రభావం గురించి భారతీయ రిజర్వు బ్యాంకు గవర్నర్ సంజయ్ మల్హోత్రా కీలక వ్యాఖ్యలు చేశారు. స్వల్ప రుసుము విధించినంత మాత్రాన యూపీఐ లావాదేవీల సంఖ్యపై పెద్దగా ప్రభావం ఉండదని ఆయన అభిప్రాయపడ్డారు. అక్టోబర్ 15 నుంచి ఎంపిక చేసిన వ్యాపార చెల్లింపులపై వ్యాపారి తగ్గింపు రుసుము విధానం అమల్లోకి రానుంది. రూ.2,000కు మించి వ్యాపారికి చేసే యూపీఐ చెల్లింపులపై 0.4 శాతం రుసుము వర్తిస్తుంది. అయితే ఒక్క లావాదేవీకి ఈ రుసుము గరిష్ఠంగా రూ.300కు పరిమితం అవుతుంది. ఈ రుసుమును వినియోగదారుల నుంచి వసూలు చేయరు. అర్హత కలిగిన వ్యాపారులే ఈ రుసుమును భరించాల్సి ఉంటుంది. రూ.2,000 వరకు ఉండే చెల్లింపులు, వ్యక్తి నుంచి వ్యక్తికి చేసే యూపీఐ బదిలీలు ఉచితంగానే కొనసాగుతాయి. చిన్న వ్యాపారులకు వర్తించే సున్నా రుసుము విధానంలోని లావాదేవీలకు కూడా మినహాయింపు ఉంటుంది. ప్రభుత్వం అంచనా ప్రకారం కొత్త రుసుము విధానం అమల్లోకి వచ్చిన తర్వాత కూడా వ్యక్తి నుంచి వ్యాపారికి జరిగే యూపీఐ లావాదేవీల్లో దాదాపు 96 శాతం ఎలాంటి మార్పు లేకుండా కొనసాగనున్నాయి (ఖూ× టవవ ాఛ్శీఎవతీ 15). కొత్త రుసుముల వల్ల యూపీఐ లావాదేవీల సంఖ్యలో ఎలాంటి తగ్గుదలా కనిపించదని ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అన్నారు. యూపీఐ వ్యవస్థను నిర్వహించడానికి అవసరమైన మౌలిక సదుపాయాలు, భద్రత, సాంకేతిక వ్యవస్థలకు భారీగా ఖర్చు అవుతోంది. అందుకే వ్యాపారుల నుంచి స్వల్ప మొత్తంలో వసూలు చేయాలని నిర్ణయించుకున్నారు.

# నాపై 45 ఎఫ్ఐఆర్‌లు.. ఒక్కో కేసు ఒక్కో మెడల్: రాహుల్ గాంధీ

ఇంటర్నెట్ డెస్క్:

తనపై ఇప్పటివరకు 45 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయని, వాటిలో ప్రతి ఒక్కదాన్నీ తాను మెడల్‌గా భావిస్తానని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా ప్రతిపక్ష కూటమి చేపట్టిన నిరసనల నేపథ్యంలో రాహుల్ మాట్లాడారు. తనపై నమోదైన కేసులకు తాను భయపడబోనని చెప్పారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని, ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణపై తమ అభ్యంతరాలను ఎన్నికల సంఘం వినాలని డిమాండ్ చేస్తూ రాహుల్ గాంధీ నేతృత్వంలో ప్రతిపక్ష ఎంపీలు అక్టోబర్ 6న పార్లమెంట్ నుంచి ఎన్నికల సంఘం ప్రధాన కార్యాలయం వైపు మార్చ్ చేపట్టారు. మార్చ్‌ను పోలీసులు అడ్డుకోవడంతో ఆకాశవాణి భవన్ వద్ద ఎంపీలు బైఠాయించి దాదాపు ఎనిమిది గంటలపాటు నిరసనను కొనసాగించారు. అనుమతి లేకుండా ఆకాశవాణి భవన్ ప్రాంగణంలోకి ప్రవేశించారనే కారణంతో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రాతో పాటు మరికొందరిపై ఢిల్లీ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలోనే తనపై కేసుల గురించి రాహుల్ గాంధీ స్పందించారు. తనపై నమోదయ్యే ఒక్కో ఎఫ్ఐఆర్ తనకు ఒక్కో మెడల్‌తో సమానమని అన్నారు.తనపై ఇప్పటికే 45 ఎఫ్ఐఆర్‌లు ఉన్నాయని, అవి 100కు చేరాలని కోరుకుంటున్నానని రాహుల్ అన్నార. హక్కుల కోసం పోరాడతానని, ఎఫ్ఐఆర్‌లకు భయపడనని వ్యాఖ్యానించారు. సుమారు 300 మంది లోక్‌సభ ఎంపీలు మంగళవారం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను కలవాలనుకున్నారని, అయితే వారికి ఆ అవకాశం కల్పించలేదని అన్నారు. 'ఈరోజు జంతర్ మంతర్ వద్ద నిరసన చేపట్టాలనేది మా ప్రణాళిక. జ్ఞానేష్ కుమార్ చట్టబద్ధమైన సీఈసీ కాదని మేము దేశానికి చెప్పాలనుకుంటున్నాము. వీరు దేశద్రోహులు. జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి' అని రాహుల్ గాంధీ అన్నారు.

# ఢిల్లీని కుదిపేసిన భూకంపం.. పలు ప్రాంతాల్లో ప్రకంపనలు

ఇంటర్నెట్ డెస్క్:

దేశ రాజధాని ఢిల్లీ సహా పరిసర ప్రాంతాల్లో మంగళవారం రాత్రి భూప్రకంపనలు కలకలం రేపాయి. రాత్రి సుమారు 10:20 గంటల సమయంలో ఉత్తరాఖండ్‌లోని చమోలీ ప్రాంతంలో భూకంపం సంభవించింది. భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 4.9గా నమోదైనట్లు సమాచారం. ఈ ప్రకంపనలు ఢిల్లీ సహా పరిసర ప్రాంతాల్లోనూ స్పష్టంగా కనిపించినట్టు స్థానికులు తెలిపారు.



ఒక్కసారిగా భూమి కంపించడంతో ప్రజలు ఆందోళనకు గురయ్యారు.భూకంపం సంభవించిన కొద్దిసేపటి తర్వాత జాతీయ భూకంప శాస్త్ర కేంద్రం రాత్రి సుమారు 10:40 గంటలకు దీనిపై నిర్ధారణ వెలువరించింది. ఢిల్లీతో పాటు హరియాణా, పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లోనూ భూ ప్రకంపనలు సంభవించినట్టు తెలుస్తోంది. అయితే.. ప్రకంపనలతో ఎలాంటి నష్టం వాటిల్లిందన్న సమాచారం ప్రస్తుతానికి తెలియరాలేదు. భూకంప కేంద్రం చమోలీ ప్రాంతంలో ఉండటంతో అక్కడి పరిస్థితులపై కూడా అధికారులు వివరాలు సేకరిస్తున్నారు.

# అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా బాలికల హక్కులు, రక్షణపై అవగాహన కార్యక్రమం



**జోగులాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి**

అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని బాలికల హక్కులు, భద్రత, రక్షణ మరియు సాధికారతపై అవగాహన కల్పించేందుకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, జోగులాంబ గద్వాల ఆధ్వర్యంలో తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ బాలికల పాఠశాల, గద్వాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మరియు వక్తగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, జోగులాంబ గద్వాల కార్యదర్శి శ్రీమతి నిష్కా పాత్రుడు పాల్గొని బాలికలకు వారి హక్కులు, చట్టపరమైన రక్షణలు మరియు అందుబాటులో ఉన్న న్యాయ సహాయంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ, బాలికలు తమ విద్యా హక్కు, సమానత్వ హక్కు, గౌరవంగా జీవించే హక్కు, వ్యక్తిగత భద్రత మరియు రక్షణ హక్కు గురించి తెలుసుకోవాలని సూచించారు. బాలికలపై వేధింపులు, లైంగిక దాడులు, బాల్య వివాహాలు, బాల కార్మికత్వం, అక్రమ రవాణా వంటి సమస్యల నుంచి వారిని రక్షించేందుకు చట్టపరమైన నిబంధనలు ఉన్నాయని వివరించారు.

# గద్వాలలో ఆర్టీసీ ఐక్య కూటమి హోరాహోరీ ప్రచారం



**జోగులాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి**

గద్వాల ఆర్టీసీ డిపోలో ఎంప్లాయిస్ యూనియన్--తెలంగాణ మజ్దూర్ యూనియన్ ఐక్య కూటమి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచార సభ నిర్వహించారు. ఈ నెల 9న జరగనున్న ఆర్టీసీ యూనియన్ ఎన్నికల్లో ఐక్య కూటమిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నాయకులు కార్మికులను కోరారు. ఆర్టీసీలో ఆరేళ్ల తర్వాత యూనియన్ ఎన్నికలు జరగడం కార్మికుల చైతన్యానికి నిదర్శనమన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఎంప్లాయిస్ యూనియన్ నిరంతరం పోరాడిందని, సమ్మె నోటీసు ఇచ్చి 32 డిమాండ్ల సాధనలో కీలక పాత్ర పోషించిందని తెలిపారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం కూడా ప్రధాన డిమాండ్‌గా ఉందన్నారు. ప్రస్తుత ఎన్నికలు అధికారం కోసం కాకుండా కార్మికుల ఆత్మగౌరవం, హక్కుల కోసం జరుగుతున్న పోరాటమని నాయకులు పేర్కొన్నారు. కార్మికులు తమ సమస్యలను దృష్టిలో పెట్టుకుని ఐక్య కూటమికి ఓటు వేసి ఘన విజయం అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, కార్యదర్శి రంగన్న, ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు పరమేశ్వరయ్య, గాలి రెడ్డి, గిరిరాజు, కృష్ణారెడ్డి, రాంనాథ్ తదితరులు పాల్గొన్నారు. మహిళా కార్మికులతో పాటు పెద్ద సంఖ్యలో కార్మికులు సభకు హాజరయ్యారు.

# వైద్య ఆరోగ్య శాఖలో 49 పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**జోగులాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి**



జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వివిధ విభాగాల్లో మొత్తం 49 పోస్టులను కాంట్రాక్ట్/అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికన భర్తీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ 49 పోస్టుల్లో జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) కింద 36,ఆయుష్ కింద 08,జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం (ఎన్‌టీఈపీ) కింద 05 పోస్టులు ఉన్నాయని తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు జిల్లా అధికారిక వెబ్‌సైట్ స్త్రుుఎుుశ్రీ.వశ్రీుఖఅస్త్రుుఖు.స్త్రశీజ.ఱఅ నుండి దరఖాస్తు ఫారాలను డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. అభ్యర్థులు పూర్తి చేసిన దరఖాస్తులను 08-10-2026 నుండి 13-10-2026 సాయంత్రం 5:00 గంటల వరకు సమర్పించాలని సూచించారు. పోస్టుల వారీగా ఖాళీలు, విద్యార్హతలు,వయోపరిమితి, ఎంపిక విధానం,దరఖాస్తు విధానం తదితర పూర్తి వివరాల కోసం జిల్లా అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

# ప్రభుత్వ వైద్య కళాశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని మెడికల్ కాలేజీ విద్యార్థుల ఆందోళన బాట పట్టారు

జగిత్యాల అక్టోబర్ 7 (అక్షర కలం) ప్రభుత్వ మెడికల్ కాలేజీలో విద్యార్థుల ఆందోళన బాట పట్టారు గత నాలుగేళ్లుగా గోదాం తరహా భవనాల్లోనే చదువులు కొనసాగుతున్నాయని.. కనీస మౌలిక వసతులు కూడా అందుబాటులో లేవని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. నాణ్యమైన తరగతి గదులు, ల్యాబ్‌లు, హాస్టల్ వసతులు, మెస్ సౌకర్యాలతో పాటు.. పరీక్షలు రాసేందుకు కూడా సరైన సదుపాయాలు లేవని ఆరోపించారు. , ప్రభుత్వ ఆసుపత్రుల్లో విధులు నిర్వహించాల్సి ఉండగా.. అవి కాలేజీకి దూరంగా ఉండటంతో రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. 600 మంది విద్యార్థులకు సరైన మెస్ సౌకర్యం లేదని.. బాలికల హాస్టల్‌లోనూ కనీస వసతులు లేవని విద్యార్థులు పేర్కొన్నారు. కొత్తగా నిర్మిస్తున్న మెడికల్ కాలేజీ, హాస్టల్ భవనాల పనులను వెంటనే పూర్తి చేయాలని.. ఎన్ఎంసీ నిబంధనల ప్రకారం అన్ని మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ



విద్యార్థులు భారీ ర్యాలీ చేపట్టారు. ఎన్నోసార్లు ఎమ్మెల్యే, డీఎంహెచ్‌వోతో పాటు అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లినా పరిష్కారం కాలేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. సౌకర్యాలు కావాలి.. సాకులు వద్దు.. మాటలు కాదు.. మౌలిక వసతులు కావాలి అంటూ నినాదాలు చేశారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించి.. వైద్య విద్యకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు

# తమ పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత తల్లులపైనే ఉంటుంది

## కుటుంబ విలువలను కాపాడాల్సిన బాధ్యత మహిళలదే..

## మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి

**జగిత్యాల, అక్టోబర్ 7; (అక్షర కలం)**



కుటుంబ విలువలను, సంస్కృతిని కాపాడాల్సిన బాధ్యత మహిళలపైనే ఉందని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ అన్నారు. వాల్మీకి ఆవాసం సేవా భారతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు శిక్షణ కేంద్రంలో ఎనిమిదవ బ్యాచ్ లో శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించి తమ కుటుంబానికి ఆర్థికచేయూతనందించాలనే ఉద్దేశంతో సేవా భారతి ఆధ్వర్యంలో గత మూడు నెలలు గా ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణను అందించడం అభినందనీయం అన్నారు. ఆర్థిక స్వాతంత్రాన్ని సాధించడంతోపాటు తమ పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత తల్లులపైనే ఉంటుందన్నారు. తమ పిల్లలకు చదువుతోపాటు ఉత్తమ సంస్కారాన్ని కుటుంబ విలువలను అందించాలని సూచించారు. ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని సాధ్యమైనంత తగ్గించి పర్యావరణ పరిరక్షణ కోసం గృహిణులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వక్త గా పాల్గొన్న ఆర్ఎస్ఎస్ విభాగ్ ప్రచారక్ భానుచందర్ మాట్లాడుతూ సమాజంలో రోజురోజుకు ఉత్తమ విలువలు క్షీణిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచానికి గర్వకారణమైన భారతీయ సంస్కృతిని, సాంప్రదాయాలను, కుటుంబ విలువలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత మహిళలపైనే ఉందన్నారు. సేవా భారతి ద్వారా శిక్షణ పొందిన మహిళలు స్వయం ఉపాధి పొందుతూ తమకు తోచిన రీతిలో సమాజ సేవలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ప్రశాంత రావు, ఆర్ఎస్ఎస్ విభాగ్ కార్యవాహ పాక సత్యనారాయణ, సేవా భారతి జిల్లా అధ్యక్షుడు ఎస్పీ సుబ్రహ్మణ్యం, వాల్మీకి ఆవాస కార్యదర్శి మదన్మోహన్ రావు, ఆవాస సభ్యులు బెజ్జంకి సంపూర్ణ చారి, బొమ్మెర సత్యనారాయణ, స్రవంతి, శిక్షణ కేంద్రం ఇన్చార్జ్ కవిత మహిళలు పాల్గొన్నారు. అనంతరం శిక్షణ కేంద్రంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు.

# అభివృద్ధి.. సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట .... జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



రాయికల్ అక్టోబర్ 7(అక్షర కలం): గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు రైతులు, పేద, మధ్యతరగతి కుటుంబాల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ మండలంలోని కిష్టంపేట, అల్లిపూర్, ఇటిక్యాల గ్రామాల్లో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. కిష్టంపేట గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం నుంచి పోచన్నగుడి వరకు ఎస్సీ కాలనీలో రూ.10 లక్షల నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. అనంతరం అల్లిపూర్ గ్రామ బైపాస్ రోడ్డులో రూ.10 లక్షల నిధులతో నిర్మించనున్న సీసీ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజలకు మెరుగైన రహదారులు, డ్రైనేజీ సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఇటిక్యాల గ్రామంలో జరిగిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై నూతన చైర్మన్ మర్రిపల్లి శ్రీనివాస్ గౌడ్‌తో పాటు కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. రైతుల సంక్షేమం కోసం సహకార సంఘాలు మరింత సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. రైతులకు అవసరమైన సేవలను సకాలంలో అందిస్తూ వారి సమస్యల పరిష్కారంలో పీఏసీఎస్‌లు కీలకపాత్ర పోషించాలని, నూతన కార్యవర్గం రైతులకు అందుబాటులో ఉండి వారి అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. అదేవిధంగా రాయికల్ పట్టణ పద్మశాలి సేవా సంఘం భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో కళ్యాణలక్ష్మి, సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. రాయికల్ పట్టణ, మండల పరిధిలోని 26 మంది ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి పథకం కింద మంజూరైన రూ.26.03 లక్షల విలువైన చెక్కులను, 101 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి కింద మంజూరైన రూ.38.40 లక్షల విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తూ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు కళ్యాణలక్ష్మి పథకం, అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీడీవో చిరంజీవి, ఎంఆర్వో నాగార్జున, ఆత్మ చైర్మన్ కాటిపల్లి గంగారెడ్డి, ఏఎంసీ చైర్మన్ రవీందర్ రావు, పీఏసీఎస్ చైర్మన్లు ఏనుగు మల్లారెడ్డి, తంగెళ్ల రమేష్, సర్పంచులు, ఉపసర్పంచులు, కౌన్సిలర్లు, పీఏసీఎస్ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# మక్తల్‌లో ఇరిగేషన్ భవనానికి భూమిపూజ :

**నారాయణపేట, అక్టోబర్,07, అక్షర కలం :**



మక్తల్ పట్టణంలో రూ.4 కోట్లతో నిర్మించనున్న ఇరిగేషన్ శాఖ నూతన భవనానికి మంత్రి వాకిటి శ్రీహరి, జిల్లా కలెక్టర్ ప్రియాంకతో కలిసి బుధవారం భూమిపూజ చేశారు. అధికారులతో కలిసి శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇరిగేషన్ శాఖ కార్యాలయాలు, సిబ్బంది విధుల నిర్వహణకు మెరుగైన వసతులు కల్పించేందుకు ఆధునిక సౌకర్యాలతో భవనాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మక్తల్‌లోని ఇరిగేషన్ శాఖ స్థలాల్లో గోదాముల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించినట్లు చెప్పారు. ఇందుకు అవసరమైన స్థలాన్ని కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను సూచించారు. మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి మున్సిపల్ స్థలం కేటాయించాలని కోరారు. మక్తల్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, సాగునీరు, రహదారులు, విద్యుత్ తదితర మౌలిక వసతుల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వాకిటి మానస, పాల్గొన్నారు.

# జ్యోతిబా పూలే గురుకులాన్ని సందర్శించిన కలెక్టర్ ప్రియాంక ;

**నారాయణపేట, అక్టోబర్,07, అక్షర కలం:**



నారాయణపేట, అక్టోబర్ 7: మక్తల్‌లోని మహాత్మా జ్యోతిబా పూలే బాలుర గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ ప్రియాంక బుధవారం సందర్శించారు. పదో తరగతి తరగతి గదిలో విద్యార్థులతో మాట్లాడిన ఆమె, వారి చదువు, భవిష్యత్ లక్ష్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు డాక్టర్లు, ఇంజనీర్లు, పోలీసు అధికారులు, ఐఏఎస్ అధికారులు కావాలనే ఆకాంక్షలను తెలుసుకున్న కలెక్టర్, సివిల్స్ పరీక్షలకు అవసరమైన అంశాలపై విద్యార్థులకు వివరించారు. 8, 9, 10వ తరగతుల్లో చదివే సైన్స్, సోషల్ సబ్జెక్టుల్లోని ప్రాథమిక అంశాలపై పట్టు అవసరమని, కేవలం బట్టీ పట్టి కాకుండా అర్థం చేసుకుని చదవాలని సూచించారు. పోటీ పరీక్షల్లో లక్షలాది మంది పాల్గొన్నా లక్ష్య సాధనకు నిరంతర కృషి అవసరమని, ఇతరులు చదవడం లేదనే కారణంతో తమ చదువును నిర్లక్ష్యం చేయవద్దని విద్యార్థులకు సలహా ఇచ్చారు. చదువుతో పాటు ఆటలు ఆడాలని, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని, కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని కోరారు. అనంతరం 5, 6వ తరగతుల్లో జరుగుతున్న ఎస్ఏ-1 పరీక్షను పరిశీలించిన కలెక్టర్, పరీక్ష నిర్వహణ, విద్యార్థుల హాజరును పరిశీలించారు. పాఠశాల వంటగది, స్టోర్ రూమ్‌లను సందర్శించి కూరగాయల నిల్వలు, మెనూ, యూనిఫాంలు, బెడ్‌షీట్ల నిల్వలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సతీష్ కుమార్, పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చెరువుల కబ్జాపై చర్యలేవి?

## మల్యాలలో అడ్డగోలు ఆక్రమణలతో కుంచించుకుపోతున్న తటాకాలు.

**అక్షరకలం/మల్యాల:**

మండల కేంద్రంతో పాటు పరిసర ప్రాంతాల్లో భూమాఫియా విజృంభిస్తోంది. అధికారుల నిర్లక్ష్యం, రాజకీయ ఒత్తిళ్లను ఆసరాగా చేసుకుని చెరువులు, కుంటలను ఇష్టారాజ్యంగా ఆక్రమిస్తున్నారు. సాగు, తాగునీటి అవసరాలు తీర్చడంతో పాటు భూగర్భ జలాలను పెంచాల్సిన తటాకాలను మట్టితో పూడ్చివేసి అక్రమ నిర్మాణాలు చేపడుతుండటంతో వాటి ఉనికి తీవ్ర ప్రశ్నార్థకంగా మారింది. వరద ముప్పులో జనావాసాలు చెరువుల్లో ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లను యథేచ్ఛగా ఆక్రమించి భవనాలు,రేకుల షెడ్లు నిర్మించడంతో నీటి నిల్వ సామర్థ్యం గణనీయంగా తగ్గిపోయింది. దీని పరిణామంగా చిన్నపాటి వర్షాలకే వరద నీరు జనావాసాలను ముంచెత్తుతోంది. వరుసగా రెండేళ్లు మల్యాల చెరువు మత్తడి దుంకిన సమయంలో వరద నీరు ఇళ్లలోకి చేరడమే కాకుండా, ప్రధాన రహదారులు చెరువులను తలపించాయి. స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ పాలకులు, అధికారులు ఏమాత్రం దిద్దుబాటు చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.

ప్రధాన చెరువుల పరిస్థితి దారుణం..

- మల్యాల చెరువు మండల కేంద్రంలోని ఈ చెరువు సగం భూభాగం ఇప్పటికే ఆక్రమణదారుల చేతుల్లోకి వెళ్లిపోయింది.
- సూరప్ప చెరువు బస్టాండ్ ప్రాంతంలో ఉండే ఈ చెరువు పరిధిలో దాదాపు 50 వరకు అక్రమ నిర్మాణాలు వెలిసాయి.
- భీమన్న చెరువు మండల పరిషత్ కార్యాలయ సమీపంలోని ఈ నీటి వనరు కూడా ఆక్రమణల బారిన పడి రోజురోజుకూ కుంచించుకుపోతోంది.
- తుమ్మ చెరువు కొండగట్టు స్టేజీ సమీపంలో ఉన్న ఈ చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలోని స్థలాలను కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్లాట్లుగా మార్చి విక్రయించేందుకు యత్నించడం ఇటీవల తీవ్ర వివాదాస్పదమైంది.

మౌనం వహిస్తున్న అధికారులు....

నిబంధనల ప్రకారం చెరువుల శిఖం, ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో ఎలాంటి నిర్మాణాలకు అనుమతులు ఇవ్వకూడదు. కానీ, పంచాయతీ, నీటిపారుదల శాఖల అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేయకుండా పనులు పూర్తయ్యే వరకు కన్నెత్తి చూడటం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆరోపణలు వచ్చినప్పుడు నామమాత్రంగా నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

తక్షణ చర్యలకు డిమాండ్

చెరువులను కాపాడుకోవడానికి ఉన్నతాధికారులు వెంటనే స్పందించి సమగ్ర సర్వే నిర్వహించాలని, ఆక్రమణలను నిర్దాక్షిణ్యంగా తొలగించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక నివాసితులు, రైతులు డిమాండ్ చేస్తున్నారు.



అక్షర కలం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# జలవనరులకు జలదరింపు!

**తెలంగాణలో ఎనిమిదేళ్ల వ్యవధిలో 10,371 నీటి వనరులు కనుమరుగయ్యాయన్న గణాంకం రాష్ట్ర భవిష్యత్తుపై ఆందోళన కలిగిస్తోంది. 2017- 18లో రాష్ట్రంలో 64,056 నీటి వనరులు ఉండగా, 2025 నాటికి వాటి సంఖ్య 53,685కు తగ్గింది. అంటే కేవలం ఎనిమిదేళ్లలోనే సుమారు 16.19 శాతం నీటి వనరులు తగ్గిపోయాయి. ఒక రాష్ట్రానికి ఇంత పెద్ద సంఖ్యలో జలవనరులు కనుమరుగవడం సాధారణ పరిణామంగా తీసుకోలేం. ఇది తెలంగాణలో నీటి భద్రతపై తీవ్రమైన హెచ్చరికగా భావించాల్సిన సమయం. తెలంగాణ భౌగోళిక స్వభావానికి చెరువులు, కుంటలు, వాగులు, సరస్సులు ఎంతో కీలకం. వర్షపాతం ఎక్కువగా కొన్ని నెలలకే పరిమితమయ్యే ఈ ప్రాంతంలో వర్షపు నీటిని నిల్వ చేసుకోవడం అత్యంత అవసరం. అందుకే కాకతీయుల కాలం నుంచే ఈ ప్రాంతంలో చెరువుల గొలుసుకట్టు వ్యవస్థ అభివృద్ధి చెందింది. వ్యాసాలు ఒక చెరువు నిండితే మిగులు నీరు మరో చెరువుకు చేరేలా అప్పటి పాలకులు నీటి నిర్వహణ వ్యవస్థను రూపొందించారు. చెరువు అంటే కేవలం నీటిని నిల్వ చేసే ప్రదేశం కాదు.. అది ఒక గ్రామ ఆర్థిక వ్యవస్థకు, వ్యవసాయానికి, పర్యావరణానికి, ప్రజల జీవన విధానానికి ఆధారం. కానీ కాలక్రమంలో పరిస్థితులు మారాయి.**

పట్టణీకరణ వేగంగా పెరిగింది. గ్రామాలు పట్టణాలుగా విస్తరించాయి. రియల్ ఎస్టేట్ కార్యకలాపాలు పెరిగాయి. సహజ నీటి ప్రవాహ మార్గాలు ఆక్రమణలకు గురయ్యాయి. చెరువు శిఖం భూములు, ఎఫ్‌టిఎల్ పరిధులు క్రమంగా కుంచించుకుపోయాయి. కొన్నిచోట్ల చెరువుల్లోకి మురుగునీరు చేరడం, చెత్తవేయడం, పూడిక పేరుకుపోవడంవల్ల వాటి నీటి నిల్వ సామర్థ్యం తగ్గింది. ఫలితంగా ఒకప్పుడు గ్రామానికి జీవనాధారంగా ఉన్న అనేక నీటి వనరులు క్రమంగా ఉనికిని కోల్పోయాయి. తాజా గణాంకాలు ఈ పరిణామాన్ని స్పష్టంగా చూపుతున్నాయి. 'గ్రోక్'! తెలంగాణలో చెరువుల సంఖ్య 2017-18లో 27,003ఉండగా, 2025 నాటికి 24,182కు తగ్గింది. అంటే 2,821 చెరువులు తగ్గిపోయాయి. అలాగే నీటి సంరక్షణ నిర్మాణాలు, పర్కొలేషన్ ట్యాంకులు, చెక్‌డ్యామ్‌ల సంఖ్య 19,239 నుంచి 11,687కు పడిపోయింది. సరస్సుల సంఖ్య 289 నుంచి 278కు తగ్గింది. మరోవైపు రిజర్వాయర్ల సంఖ్య 111 నుంచి 134కు పెరిగింది. పెద్ద ప్రాజెక్టులు పెరగడం ఒక సానుకూల అంశమే అయినప్పటికీ, చిన్నచిన్న సహజ నీటి వనరుల సంఖ్య తగ్గిపోవడం మాత్రం ఆందోళనకరమైన పరిణామం. రాష్ట్రంలో ప్రస్తుతం నమోదైన 53,685 నీటి వనరుల్లో 53,244 గ్రామీణ ప్రాంతాల్లో, 441 పట్టణ ప్రాంతాల్లో ఉన్నాయి. గ్రామీణ తెలంగాణ జీవన విధానం ఇప్పటికీ ఈ నీటి వనరులపైనే ఎక్కువగా ఆధారపడి ఉంది. సాగునీటి అవసరాలకు ఉపయోగపడుతున్న నీటి వనరులు 30,973గా నమోదయ్యాయి. తాగునీటి అవసరాలకు ఉపయోగపడుతున్నవి 136 కాగా, పారిశ్రామిక అవసరాలకు ఉపయోగపడుతున్నవి 254గా గణాంకాలు సూచిస్తున్నాయి. ఈ నేపథ్యంలో నీటి వనరుల పరిరక్షణ అనేది కేవలం పర్యావరణ అంశం కాదు.. ఇది నేరుగా వ్యవసాయం, రైతుల ఆదాయం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన విషయం. చెరువులు తగ్గిపోవడం వల్ల మొదటగా ప్రభావితమయ్యేది భూగర్భ జలాలు. వర్షం కురిసినప్పుడు చెరువులు, కుంటలు, పర్కొలేషన్ ట్యాంకులు నీటిని నిల్వ చేస్తాయి. నిల్వఅయిన నీటిలో కొంత భాగం క్రమంగా భూమిలోకి ఇంకి భూగర్భ జలాలను పునరుద్ధరిస్తుంది. చెరువులు లేకపోతే వర్షపు నీరు వేగంగా ప్రవహించి బయటకు వెళ్లిపోతుంది. వర్షాకాలంలో భారీగా నీరు వచ్చినా దాన్ని నిల్వ చేసుకోలేని పరిస్థితి ఏర్పడుతుంది. వచ్చేసరికి తాగునీరు, సాగునీటి కోసం ప్రజలు, రైతులు ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ఇటీవల కాలంలో ప్రభుత్వం, ప్రజా సంస్థలు చేపట్టిన కొన్ని పునరుద్ధరణ చర్యలు ఆశాజనకంగా ఉన్నాయి. గత ఐదేళ్లలో రాష్ట్రంలో 367 నీటి వనరులు పునరుద్ధరించబడినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. వీటిలో 192 ట్యాంకులు, 115 చెరువులు, 55 నీటి సంరక్షణ నిర్మాణాలు, పర్కొలేషన్ ట్యాంకులు లేదా చెక్‌డ్యామ్‌లు, మూడు సరస్సులు, రెండు రిజర్వాయర్లు ఉన్నాయి. ఇది పునరుద్ధరణ సాధ్యమేనని నిరూపిస్తోంది. అయితే ఈ ప్రయత్నాలను మరింత విస్తృతం చేయాల్సిన అవసరం ఉంది. అభివృద్ధి తప్పనిసరి. రహదారులు కావాలి. పరిశ్రమలు రావాలి. పట్టణాలు విస్తరించాలి. గృహ నిర్మాణం జరగాలి. కానీ అభివృద్ధి పేరుతో సహజ జలవనరులను నాశనం చేయడం దీర్ఘకాలంలో మనకే నష్టం.



# గ్రామాలలో పరిశుభ్రత, సురక్షిత త్రాగునీటిపై అవగాహన కల్పించాలి

## రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 07:**

గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు సురక్షితమైన త్రాగునీరు అందించడంతో పాటు నీటి వనరుల పరిరక్షణ, పరిశుభ్రతపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. బుధవారం జిల్లాలోని భీమారం మండలం దాంపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన బాలవికాస నీటి శుద్ధికరణ పథకాన్ని అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, బాలవికాస నీటి శుద్ధికరణ పథకం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. 3 లక్షల 25 వేల రూపాయలతో ఏర్పాటు చేయడం జరిగిందని, 5 రూపాయలకు 20 లీటర్ల శుద్ధమైన త్రాగునీటిని అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. నీటిని పొదుపుగా వినియోగించడం, త్రాగునీటి వనరులను పరిశుభ్రంగా ఉంచడం, నీటి కాలుష్యాన్ని నివారించడం వంటి అంశాలపై ప్రజలకు




అవగాహన కల్పించాలని తెలిపారు. గ్రామాలలోని నీటి సరఫరా వ్యవస్థను నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజా సంక్షేమంలో భాగంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా గ్రామంలో 72 ఇండ్ల పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. గృహజ్యోతి పథకం క్రింద అర్హులైన లబ్ధిదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డుదారులకు చౌక ధరల దుకాణాల ద్వారా ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా 10 లక్షల రూపాయల విలువ గల కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించడం జరుగుతుందని, వ్యయపరిమితి దాటిన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యారంగ అభివృద్ధిలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలలో సుమారు 10 వేల మంది ఉపాధ్యాయులను నియమించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గ పరిధిలోని సోమనపల్లిలో 200 కోట్ల రూపాయల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం 100 పడకలతో ప్రభుత్వ ఆసుపత్రిని ఏర్పాటు చేయడం జరిగిందని, త్వరలోనే ప్రారంభించి ప్రజలకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రజల కోసం పల్లె దవాఖానకు శంకుస్థాపన చేయడం జరిగిందని, 4 కోట్ల రూపాయలతో సిసి రహదారుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బతుకమ్మ కొరకు హైమాస్ లైట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని, బోర్లు ఏర్పాటు చేసి నీటిని అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లతో వెలుగుమట్ల పేదల సొంతింటి కల సాకారం... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలి

నవంబర్ నెలాఖరులోగా పూర్తిస్థాయిలో ఇండ్ల నిర్మాణాలు, మౌలిక వసతుల పనులు పూర్తి చేయాలి

లబ్ధిదారులకు సకాలంలో నిర్మాణం బిల్లుల చెల్లింపు

వెలుగుమట్లలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

పేద కుటుంబాలకు గౌరవప్రదమైన జీవనాన్ని అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని తమ సొంతింటి కలను సాకారం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. బుధవారం ఖమ్మం నగర పరిధిలోని వెలుగుమట్ల ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న



ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మాణ పనులను తనిఖీ చేసి, లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలు, నిర్మాణ దశలను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. నిర్మాణ పనుల్లో ఎదురవుతున్న ఇబ్బందులను తెలుసుకొని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి వెలుగుమట్లలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను కలెక్టర్ పరిశీలించారు. గోడల నిర్మాణం, స్లాబ్ పనులు, పైకప్పు పనులు, తుదిదశ నిర్మాణ పనుల పురోగతిని ఒక్కొక్క ఇంటి వారీగా పరిశీలించారు. ప్రతి ఇంటి నిర్మాణం నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. లబ్ధిదారులకు అవసరమైన సాంకేతిక సూచనలు అందిస్తూ, నిర్మాణాలను వేగంగా పూర్తి చేసేలా అధికారులు సహకరించాలని కలెక్టర్ సూచించారు. నవంబర్ నెలాఖరు నాటికి ఇళ్ల నిర్మాణాలతో పాటు అంతర్గత రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాల పనులను కూడా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులకు నిర్మాణ సమయంలో ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు తలెత్తకుండా, నిర్మాణం పూర్తయిన దశల ఆధారంగా ప్రతి సోమవారం బిల్లుల మొత్తాన్ని ప్రభుత్వం నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తోందని కలెక్టర్ తెలిపారు. ఇల్లు పూర్తయిన అనంతరం మొత్తం రూ. 5 లక్షల వరకు ప్రభుత్వ ఆర్థిక సహాయం లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయనున్నట్లు వివరించారు.

ఇప్పటికే అర్హత పొందిన లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా రుణ సదుపాయం కల్పించినట్లు కలెక్టర్ తెలిపారు. అవసరమైన నిర్మాణ సామగ్రి, సాంకేతిక సహాయం, బిల్లుల చెల్లింపుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఎటువంటి జాప్యం లేకుండా రెవెన్యూ, మున్సిపల్, హౌసింగ్ తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా నిర్మాణాలను పూర్తి చేసి, లబ్ధిదారులు తమ సొంతింటిలో గృహప్రవేశం చేసేలా సమన్వయంతో చర్యలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. పేదల సొంతింటి కలను సాకారం చేయడంలో ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో పనిచేస్తోందని, లబ్ధిదారులు కూడా ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నాణ్యతతో కూడిన శాశ్వత గృహాలను నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పిలుపునిచ్చారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పారస్ కుమార్, హౌసింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ జయచందర్, ఈఈ జగ్గారావు, హౌసింగ్ ఏఈలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన మ్యూజియాన్నిసందర్శించిన ఇల్లందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు.

**అక్షర కలం / భద్రాచలం**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇల్లందు చరిత్ర విభాగం ఆధ్వర్యంలో చరిత్ర సహాయ ఆచార్యులు డాక్టర్ జి. శేఖర్ నేతృత్వంలో విద్యార్థులు భద్రాచలం ఐటీడీఏ ప్రాంగణంలోని గిరిజన మ్యూజియాన్ని సందర్శించారు. చరిత్ర అధ్యయనంలో భాగంగా గిరిజనుల జీవన విధానం, సంస్కృతి, సంప్రదాయాలు, ఆర్థిక కార్యకలాపాలు, కళలు మరియు ప్రకృతితో వారి అనుబంధాన్ని ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు ఈ విద్యా పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా మ్యూజియం ఇంచార్జి వీరస్వామి విద్యార్థులకు మ్యూజియంలోని వివిధ ప్రదర్శనలను పరిచయం చేస్తూ గిరిజన సమాజాల చారిత్రక, సామాజిక, సాంస్కృతిక జీవన విధానంపై విస్తృతమైన సమాచారాన్ని అందించారు. ఆదివాసీ, గిరిజన ప్రాంతాల్లో నివసించిన ప్రజలు తమ నిత్యజీవితంలో ఉపయోగించిన వివిధ రకాల వస్తువులు, వాటి తయారీ విధానం, ఉపయోగం, ప్రత్యేకత మరియు ప్రాధాన్యత గురించి వివరించారు. మ్యూజియంలో






ప్రదర్శించిన సంప్రదాయ గృహోపకరణాలు, వ్యవసాయ పనిముట్లు, వేట పరికరాలు, ఆహార తయారీకి ఉపయోగించే వస్తువులు, వేషధారణకు సంబంధించిన వస్తువులు, ఆభరణాలు తదితరాలను విద్యార్థులు ఆసక్తిగా పరిశీలించారు. స్థానికంగా లభించే సహజ వనరులను ఉపయోగించుకొని గిరిజనులు తమ అవసరాలకు అనుగుణంగా వివిధ వస్తువులను తయారు చేసుకున్న విధానాన్ని వీరస్వామి వివరించారు.

గిరిజనుల ఆహారపు అలవాట్లు, సంప్రదాయ వేషధారణ, వ్యవసాయ పద్ధతులు, పండుగలు, జాతరలు, ఆచారాలు, విశ్వాసాలు, సామాజిక సంబంధాలు మరియు సాంస్కృతిక సంప్రదాయాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. గిరిజన సమాజాల్లో సంగీతానికి ఉన్న ప్రాధాన్యతను వివరిస్తూ వివిధ రకాల సాంప్రదాయ సంగీత వాయిద్యాలను విద్యార్థులకు చూపించారు. వాటిని పండుగలు, జాతరలు, వివాహాలు మరియు ఇతర సామూహిక కార్యక్రమాల్లో వినియోగించే విధానాన్ని వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ జి. శేఖర్ మాట్లాడుతూ, "చరిత్రను పుస్తకాల ద్వారా చదవడంతో పాటు ప్రత్యక్ష ఆధారాలను పరిశీలించడం ద్వారా చారిత్రక అవగాహన మరింత లోతుగా ఏర్పడుతుంది. గిరిజన మ్యూజియం సందర్శన ద్వారా విద్యార్థులు గిరిజనుల జీవన విధానం, వారి సాంస్కృతిక వారసత్వం, సంప్రదాయ జ్ఞానం మరియు ప్రకృతితో వారి అనుబంధాన్ని ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం లభించింది" అని తెలిపారు. గిరిజన సమాజాల చరిత్ర, సంస్కృతి మరియు వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించడంలో మ్యూజియంలు కీలక పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఇటువంటి క్షేత్ర పర్యటనలు విద్యార్థుల్లో చారిత్రక దృక్పథం, పరిశీలనా నైపుణ్యం, పరిశోధనా ఆసక్తి మరియు సామాజిక అవగాహనను పెంపొందిస్తాయని తెలిపారు. విద్యార్థులు మ్యూజియంలోని వివిధ విభాగాలను ఆసక్తిగా పరిశీలించి, గిరిజనుల జీవన విధానానికి సంబంధించిన పలు అంశాలపై మ్యూజియం ఇంచార్జి వీరస్వామిని ప్రశ్నించి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు మరియు వారసత్వంపై ప్రత్యక్ష అవగాహన కల్పించిన ఈ పర్యటన తమకు ఎంతో ఉపయోగకరంగా ఉందని విద్యార్థులు తెలిపారు. ఈక్షేత్ర పర్యటనలో మ్యూజియం సిబ్బంది మాధవి, విద్యార్థులు నందిని, స్రవంతి, మహేశ్వరి, మానస, నవ్య, సుజాత సౌందర్య, రోజా, హేమలత, రష్మిత, తేజశ్రీ, ప్రవళిక, వైష్ణవి మీనా తదితరులు పాల్గొన్నారు.

# అందాల పోటీలో విజేతగా నిలిచిన ఖమ్మం యువతి కోపూరి అలేఖ్య..



**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :**

ఖమ్మం : ఢిల్లీలోని ద్వారక , సెక్టార్ 21లో ఉన్న వివాంటా హోటల్లో డికె పేజెంట్ ఆర్గనైజేషన్ నిర్వహించిన ప్రైడ్ ఆఫ్ ఇండియా 2026 గ్రాండ్ ఫినాలే లో ఖమ్మం మమతా రోడ్డు ప్రాంతానికి చెందిన కోపూరి అలేఖ్య పాల్గొని ప్రైడ్ మిసెస్ తెలంగాణ 2026 (జి – 2) కేటగిరిలో విజేతగా నిలిచి ప్రత్యేక గుర్తింపు పొందారు . ఈ కార్యక్రమంలో మిస్టర్ , మిస్ , మిస్ టీన్ మరియు మిసెస్ విభాగాల నుండి పోటీదారులు ఒకచోట చేరి , తమ ప్రతిభ , ఆత్మవిశ్వాసం మరియు వ్యక్తిత్వాన్ని ప్రదర్శించారు . డికె పేజెంట్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకుడు జిమ్మీ గరిమా నాయకత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది . సోనాల్ గోసాలియా జ్యూరీ ప్యానెల్లో సభ్యురాలిగా ఉండగా అమన్ యతన్ వర్మ ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించారు . ఖమ్మం జిల్లాకు చెందిన యువతి కోపూరి అలేఖ్య ప్రతిష్టాత్మకమైన అందాల పోటీలో విజేతగా నిలిచి ఖమ్మం జిల్లాకు గర్వకారణంగా నిలిచారు . తన ప్రతిభ , ఆత్మవిశ్వాసం , ఆకట్టుకునే ప్రదర్శనతో పోటీలో అందరి దృష్టిని ఆకర్షించిన అలేఖ్య.. పోటీ వివిధ దశల్లోనూ ప్రతిభ కనబరిచి విజేత టైటిల్‌ను కైవసం చేసుకున్నారు . అందాల పోటీలో కేవలం అందం మాత్రమే కాకుండా వ్యక్తిత్వం , ఆత్మవిశ్వాసం , ప్రతిభ , వేదికపై ప్రదర్శించే నైపుణ్యం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంటారు . ఈ అంశాల్లో తనదైన ప్రతిభను చాటుకున్న కోపూరి అలేఖ్య విజేతగా నిలిచి ప్రత్యేక గుర్తింపు పొందారు . ఖమ్మం జిల్లా నుంచి అందాల పోటీలో పాల్గొని విజేతగా నిలవడం పట్ల కుటుంబ సభ్యులు , స్నేహితులు , శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తున్నారు . అలేఖ్య సాధించిన ఈ విజయం ఖమ్మం జిల్లాకు గర్వకారణమని , యువతలో ప్రతిభకు కొదవ లేదని పలువురు అభినందనలు తెలిపారు . ఈ సందర్భంగా కోపూరి అలేఖ్యకు పలువురు అభినందనలు తెలియజేస్తూ , భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి ఖమ్మం జిల్లాకు , తెలంగాణ రాష్ట్రానికి మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు .



అక్షరకలం
తెలుగు దినపత్రిక

# ఆట



## భారత్ తరఫున ఆడటం వేరే ఫీలింగ్!

### వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్

ఆసియా క్రీడల్లో భారత్ తరఫున ఆడటం.. అందులోనూ పతకం కోసం పోరాడటం చాలా ప్రత్యేకమైన అనుభూతినిస్తుందని వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్ అన్నాడు. సాధారణ అంతర్జాతీయ మ్యాచ్‌లతో పోలిస్తే ఆసియా క్రీడల్లో కొంత ఎక్కువ ఒత్తిడి ఉంటుందని చెప్పాడు. శ్రీలంకతో జరిగిన సెమీఫైనల్లో ఇషాన్ కిషన్ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. 80 పరుగులతో రాణించి భారత్ 169 పరుగులు చేయడంలో కీలక పాత్ర పోషించాడు. అనంతరం భారత బౌలర్లు శ్రీలంకను కేవలం 45 పరుగులకే ఆలౌట్ చేయడంతో భారత్ ఘన విజయం సాధించింది. "భారత్ కోసం ఆడుతున్నప్పుడు.. ముఖ్యంగా పతకం కోసం ఆడుతున్నప్పుడు మనసులో ఏదో ప్రత్యేకమైన భావన ఉంటుంది. ఇక్కడ బీసీసీఐ కోసం కాదు.. మొత్తం దేశం కోసం ఆడుతున్నామనే ఫీలింగ్ వస్తుంది. చుట్టూ భారత జెండాలు కనిపించడం, అభిమానులు పెద్ద సంఖ్యలో మద్దతు ఇవ్వడం ఆ అనుభూతిని మరింత పెంచుతుంది. బయటకు చూపించకపోయినా లోపల మాత్రం కొంత ఎక్కువ ఒత్తిడి ఉంటుంది" అని ఇషాన్ చెప్పాడు. పగుళ్లు కనిపించే పిచ్‌పై బ్యాటింగ్ చేయడం అంత సులభం కాదని ఇషాన్ తెలిపాడు. ఇలాంటి పరిస్థితుల్లో కనీసం 150 పరుగులు చేస్తే సురక్షితంగా ఉంటామని ముందే అంచనా వేసినట్లు చెప్పాడు. ఒక బ్యాటర్ క్రీజులో కుదురుకుంటే చివరి వరకు ఉండి భారీ స్కోరు చేయాలన్నది జట్టు ప్రణాళికగా ఉందని వివరించాడు. "ఇలాంటి పిచ్‌లపై వ్యక్తిగత లక్ష్యాల కంటే జట్టు అవసరాలే ముఖ్యం. పరిస్థితిని గమనిస్తూ చిన్న చిన్న విషయాలపై దృష్టి పెట్టాలి" అని పేర్కొన్నాడు. ఇక శనివారం పాకిస్థాన్‌తో జరగనున్న స్వర్ణ పతక పోరుపై కూడా ఇషాన్ స్పందించాడు. మ్యాచ్ గురించి ఎక్కువగా ఆలోచించకుండా ప్రశాంతంగా ఉండాలని, ఆ క్షణాలను ఆస్వాదిస్తూ ఆడాలని జట్టు భావిస్తోందన్నాడు. జపాన్‌లో లభించిన ఆతిథ్యంపై ఇషాన్ ప్రశంసలు కురిపించాడు. భాష సమస్య ఉన్నప్పటికీ స్థానికులు ఎంతో సహాయం చేశారని చెప్పాడు. భారత అభిమానులు ఎక్కడికి వెళ్లినా మద్దతుగా నిలుస్తున్నారన్నారు. గెలిచినా ఓడినా తమకు అండగా ఉంటున్న అభిమానులకు ఎప్పటికీ కృతజ్ఞతలు చెబుతామని అన్నాడు.







## సిరాజ్‌కు తృటిలో తప్పిన ప్రమాదం..

భారత్–వెస్టిండీస్ మూడో వన్డేలో మహ్మద్ సిరాజ్‌కు తృటిలో ప్రమాదం తప్పింది. రనౌట్ కోసం గుర్నూర్ బ్రార్ విసిరిన బంతి సిరాజ్ తలకు బలంగా తగిలేలా దూసుకొచ్చింది. ఆ సమయంలో సిరాజ్ నేలపై పడుకుని ఉండగా.. బ్రార్ వికెట్లను లక్ష్యంగా చేసుకుని బంతిని విసిరాడు. అయితే అదృష్టవశాత్తూ బంతి సిరాజ్ తలకు కొద్దిగా పైనుంచి వెళ్లిపోయింది. దీంతో ఒక్కసారిగా షాక్‌కు గురైన సిరాజ్.. ఏం జరిగిందో అర్థం కాక అలాగే చూస్తుండిపోయాడు. ఈ ఘటనను చూసిన రోహిత్ శర్మ నవ్వు ఆపుకోలేకపోయాడు. దీంతో మైదానంలో కాసేపు సరదా వాతావరణం నెలకొంది. ఇక మ్యాచ్ విషయానికి వస్తే టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్ వెస్టిండీస్ ముందు 352 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది. ఆరంభంలో కోహ్లీ, గిల్ నిరాశపర్చినా.. రోహిత్, గైక్వాడ్ మ్యాచ్‌ను గాడిలో పెట్టారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక



# సినిమా

CINEMA



## 'ది ప్యారడైజ్' వసూళ్లే సాక్ష్యం..

### నిర్మాత, దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ

సినిమా రివ్యూలకు, బాక్సాఫీస్ కలెక్షన్లకు ప్రత్యక్ష సంబంధం ఉండదని సీనియర్ నిర్మాత, దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ స్పష్టం చేశారు. ఇటీవల విడుదలైన నాని పీరియడ్ యాక్షన్ డ్రామా 'ది ప్యారడైజ్' విజయాన్నే ఇందుకు నిదర్శనంగా ఆయన పేర్కొన్నారు. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రానికి మిశ్రమ, నెగెటివ్ రివ్యూలు వచ్చినా వసూళ్లు నిలకడగా ఉన్నాయని ఆయన తెలిపారు. ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన తమ్మారెడ్డి, "ది ప్యారడైజ్ సినిమా ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికే రూ.150 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసింది. ఒక్క భారత మార్కెట్లోనే రూ.120 కోట్ల వరకు రాబట్టింది. సినిమాను అధిక ధరలకు కొనుగోలు చేసిన బయ్యర్లు ప్రస్తుతం నష్టాల నుంచి బయటపడుతున్నారు. నైజాం ఏరియా డిస్ట్రిబ్యూటర్లు లాభాల్లోకి అడుగుపెట్టారు" అని వివరించారు. "రివ్యూలకు, వసూళ్లకు సంబంధం లేదని నేను మొదటి నుంచి చెబుతున్నాను. ఒకవేళ నెగెటివ్ రివ్యూల ప్రభావం నిజంగా ఉంటే, సినిమా వసూళ్లు వెంటనే పడిపోవాలి. కానీ ఈ చిత్రం రూ.100 కోట్ల మార్కును దాటి ఇప్పటికీ నిలబడింది" అని తమ్మారెడ్డి వ్యాఖ్యానించారు. సినిమాపై ఉద్దేశపూర్వకంగా నెగెటివ్ ప్రచారాలు జరిగాయని తాను భావించడం లేదని, కానీ డబ్బులిచ్చి ఒక సినిమాను దెబ్బతీయడం మాత్రం మహా పాపమని ఆయన అన్నారు. ప్రేక్షకుల ఆదరణ ఉన్నప్పుడు విమర్శలు, పైరసీ వంటివి సినిమా విజయాన్ని ఆపలేవని ఆయన అభిప్రాయపడ్డారు.




## నేను చాలా అదృష్టవంతుడిని..

టాలీవుడ్ లవ్ బర్డ్స్ రష్మిక మందన్న, విజయ్ దేవరకొండలు తమ సుదీర్ఘ ప్రేమాయణానికి తెరదించి ఈ ఏడాది ఫిబ్రవరిలో వైవాహిక బంధంలోకి అడుగుపెట్టారు. ఉదయ్‌పూర్‌లో తెలుగు, కొడవ సాంప్రదాయాల ప్రకారం వీరి వివాహం ఘనంగా జరిగింది. పెళ్లి తర్వాత తొలిసారిగా ఈ జంట కలిసి నటిస్తోంది. అదే రణబాలి.. రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా అక్టోబర్ 16న వరల్డ్ వైడ్‌గా విడుదల కానుంది. ఈ సినిమా ప్రమోషనల్ కార్యక్రమాల్లో భాగంగా ఓ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో రష్మిక–విజయ్ దేవరకొండలు పాల్గొన్నారు. రణబాలి సినిమా కోసం ఎంతో కష్టపడి పనిచేశాం.. అప్పట్లో వరి అన్నం దొరకడమే కష్టంగా ఉండేది. ఆ ఫీల్ తీసుకురావడానికి కొన్ని షాట్స్ కోసం మంచినీరు మాత్రమే తీసుకుని మూడు రోజుల పాటు ఉన్నాం. ఇందుకోసం రోజుకు 6 లీటర్లు మంచినీరు తీసుకునే విధానం నుంచి షూటింగ్ చివరి నాటికి కేవలం ఐస్ క్యూబ్స్‌తో దాహం తీర్చుకున్నా. చివరికి తట్టుకోలేక నా స్టాఫ్‌ని కొబ్బరి నీరు తీసుకురమ్మని చెప్పేవాడిని అని విజయ్ దేవరకొండ ఈ సినిమా షూటింగ్ అనుభవాలను గుర్తుచేసుకున్నారు. ఇక మీ పెళ్లి జరిగిన తర్వాత ప్రతి నెలా వన్ మంథ్ యానివర్సరీ సెలబ్రెట్ చేసుకుంటారా అని యాంకర్ అడగ్గా.. దీనికి రష్మిక స్పందిస్తూ విజయ్ అలాంటివి సెలబ్రేట్ చేసుకోరు. కానీ కొంతమంది మాత్రం ఇలాంటి ఇష్టపడతారు. ప్రతి పుట్టినరోజూ ముఖ్యమైనదే, మనం రోజు రోజుకు పెద్దవారిగా అయిపోతున్నాం. ఈ భూమ్మీద ఎంతకాలం ఉంటామో తెలియదు, అందువల్ల సెలబ్రేషన్స్ అనేది ముఖ్యం. చిన్నదైనా పెద్దదైనా సెలబ్రేట్ చేసుకోవాలి.. కనీసం కేక్ అయినా కట్ చేసుకోవాలి అని రష్మిక అభిప్రాయపడ్డారు. దీనికి విజయ్ స్పందిస్తూ.. రష్మిక నా జీవితంలోకి సంబరాలను తీసుకొచ్చింది. ఇప్పుడిప్పుడే హాలిడేస్ ఎంజాయ్ చేస్తున్నాం.. కానీ నా దృష్టిలో ప్రతిరోజూ లేచిన దగ్గరి నుంచి యుద్ధం చేయాల్సిందే అన్నారు. పలు భాషలలో మాట్లాడటం, పనిచేయడం గురించి రష్మికను యాంకర్ ప్రశ్నించగా.. చిన్నప్పుడు నేను తమిళ సినిమాలు చూస్తూ పెరిగాను. అందువల్ల తమిళ్ మాట్లాడం కొంచెం తెలుసు.. మేనేజ్ చేయగలను. కానీ తెలుగు పూర్తిగా కొత్త భాష, కొత్త ఇండస్ట్రీ, పెద్ద పెద్ద డైలాగ్స్ ఇస్తున్నారు. నా అసిస్టెంట్ తెలుగోడు.. ఆయనకి ఏమైనా చెప్పాలంటే నేను ఖచ్చితంగా తెలుగు నేర్చుకోవాలి. ఇండస్ట్రీలో అందరితో తెలుగులో మాట్లాడాలి. కొన్ని పదాలు, వాటి మీనింగ్ నేర్చుకుందామని ట్రై చేశా. ఒకరు తెలుగులో మాట్లాడుతున్నారంటే వాళ్లకి రిప్లయ్ అదే భాషలో ఇవ్వాలని రష్మిక పేర్కొన్నారు. తనకి తమిళ్, కన్నడ, కొడవ, తుళు, తెలుగు, హిందీ మాట్లాడుతుందని విజయ్ ప్రశంసించారు.

## 'ఎవ్వరినీ వదిలిపెట్టను'

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్?ను దుర్వినియోగం చేస్తూ క్రియేట్ చేసిన 'చుట్టమల్లే ' సాంగ్ మార్ఫింగ్ వీడియోపై స్టార్ నటుడు జూనియర్ ఎన్టీఆర్ స్పందించారు. ఏఐని ఉపయోగించి ఇలాంటి పనులు చేయడాన్ని నీచమైన చర్యగా అభివర్ణించారు. ఇది అసహ్యకరమైన, రోత పుట్టించే సిగ్గుమాలిన చర్య అని మండిపడ్డారు. దీని వెనుక ఉన్న వాళ్లను ఎవరినీ వదిలిపెట్టబోనని హెచ్చరించారు. ఈ మేరకు ఎక్స్? వేదికగా ఓ పోస్టు పెట్టారు. 'స్త్రీలను తల్లులుగా, దేవతలుగా పూజించే గడ్డ ఇది. ఈ 'మాతృదేవో భవ' అనేది ఒక మాట మాత్రమే కాదు. ఇది మన సంస్కృతిలో భాగం. అలాంటి ఈ గడ్డపై పుట్టిన కొందరు వ్యక్తులు, ఒక స్త్రీని అత్యంత నీచమైన రీతిలో అవమానించడానికి ఏఐని ఉపయోగించేలా దిగజారిపోయారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్?ను ఇంతటి నీచమైన దాన్ని సృష్టించేందుకు ఉపయోగించడం మాటల్లో చెప్పలేనంత సిగ్గుచేటు. చుట్టమల్లె వీడియోను మార్ఫింగ్ చేసిన ఘటన వెనుక ఉన్న వాళ్లను ఎవ్వరినీ నేను వదిలిపెట్టను. దీన్ని సృష్టించిన వారిపై, సోషల్ మీడియాలో వ్యాప్తి చేస్తున్న వారిపైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటాను. దయచేసి ఇలాంటి కంటెంట్‌ను చూడవద్దు, ఇతరులకు షేర్ చేయవద్దని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈరోజు ఒకరికి జరిగింది. రేపు మీ తల్లి, సోదరి, భార్య లేదా కుమార్తె కావచ్చు. ఇది ఒక తీవ్రమైన సమస్య. ఏఐ దుర్వినియోగం చేయకుండా కఠినమైన నిబంధనలను తీసుకురావాలని ˇ ప్రభుత్వాన్ని కోరుతున్నాను'

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

## పి.కే. మల్లేపల్లిలో వీఓఏ పై దాడి.. నిందితుడి అరెస్ట్

**దేవరకొండ డిఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చర్యలు.. రిమాండ్‌కు తరలింపు**




**అక్షరకలం దేవరకొండ**

గ్రామసభ వద్ద మహిళా విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్ పై కులం పేరుతో దూషణలకు దిగి భౌతిక దాడికి పాల్పడిన నిందితుడు కొప్పుల అమర్‌నాథ్‌ను బుధవారం పోలీసులు అరెస్ట్ చేశారు.పోలీసుల వివరాల ప్రకారం.. ఈ నెల 2న మధ్యాహ్నం పి.కే. మల్లేపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించిన గ్రామసభ వద్ద బాధితురాలు గనిపల్లి మాధవి స్థానిక మహిళలతో మాట్లాడుతున్నారు. గత ఎనిమిదేళ్లుగా వీఓఏ గా పనిచేసిన ఆమెను నాలుగు నెలల క్రితం తొలగించడంతో, ఆ విషయమై మహిళా సంఘాలు, పొదుపు నిధులు, కోర్టు కేసుపై చర్చిస్తున్నారు. అదే సమయంలో అక్కడికి వచ్చిన అదే గ్రామానికి చెందిన కొప్పుల అమర్‌నాథ్ ఆమెను కులం పేరుతో తీవ్రంగా దూషించడమే కాకుండా చేతులతో దాడి చేసి, కిందపడేసి కాళ్లతో తన్నుతూ అవమానపరిచాడు. బాధితురాలి రాతపూర్వక ఫిర్యాదు మేరకు చింతపల్లి పోలీస్ స్టేషన్‌లో బిఎన్ఎస్ చట్టంతో పాటు ఎస్సీ, ఎస్టీ దౌర్జన్య నిరోధక చట్టం కింద కేసులు నమోదు చేశారు. విచారణను వేగవంతం చేసిన పోలీసులు బుధవారం ఉదయం దేవరకొండ డిఎస్పీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. వైద్య పరీక్షల అనంతరం నిందితుడిని జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. మహిళలు, అణగారిన వర్గాల ప్రతినిధులపై దాడులకు తెగబడితే చట్టప్రకారం కఠిన చర్యలు ఉంటాయని డిఎస్పీ హెచ్చరించారు.

## మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం -
## -దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్



**అక్షరకలం దేవరకొండ**

మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదిగేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ తెలిపారు. బుధవారం మండలంలోని శేరిపల్లి, రత్యతండాల్లో నూతనంగా నిర్మించిన మహిళా సమాఖ్య భవనాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈ భవనాల ద్వారా మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు సులువుగా నిర్వహించుకోవచ్చన్నారు. ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్, స్వయం సహాయక సంఘాలకు రుణాలు అందిస్తూ ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు.అనంతరం గ్రామాల్లో పర్యటించి రోడ్లు, తాగునీరు, మురికి కాలువల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అలాగే రత్యతండాలో ఆర్.శిరీష--హన్మంత్ దంపతుల ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## దేవరకొండలో ప్రశ్నపత్రాల లీకేజీ ఆరోపణలు

**--సమ్మేటివ్ అసెస్మెంట్ ప్రశ్నపత్రాలు ముందే బయటకు వచ్చినట్లు ప్రచారం**

**--ప్రైవేట్ పాఠశాలల నిర్వాహకులపై ఆరోపణలు**

**--లీకేజీ జరగలేదన్న మండల విద్యాధికారి**

**అక్షరకలం దేవరకొండ**

దేవరకొండ మండల కేంద్రంలో మంగళవారం రాత్రి సమ్మేటివ్ అసెస్మెంట్ పరీక్షల ప్రశ్నపత్రాలు లీక్ అయ్యాయనే ప్రచారం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. పలు ప్రైవేట్ పాఠశాలల నిర్వాహకులు పరీక్షలకు ముందే ప్రశ్నపత్రాలను సంపాదించి, తమ విద్యార్థులకు చూపించి పరీక్షలు నిర్వహిస్తున్నారంటూ ఆరోపణలు వెల్లువెత్తాయి. పరీక్షల నిర్వహణలో పారదర్శకత లోపించిందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై దేవరకొండ మండల విద్యాధికారి ని వివరణ కోరగా.. దేవరకొండ మండలంలో ప్రశ్నపత్రాల లీకేజీ ఏదీ జరగలేదని స్పష్టం చేశారు. పరీక్షలను పూర్తి భద్రతా ప్రమాణాలతో, నిబంధనలకు అనుగుణంగా నిర్వహిస్తున్నామని, లీకేజీ వార్తలు కేవలం ప్రచారం మాత్రమేనని తెలిపారు.




# కాంగ్రెస్‌లో చేరిన చిట్యాల 1వ వార్డు కౌన్సిలర్

**చిట్యాల, అక్టోబర్ 7 ( అక్షర కలం )**



నల్గొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు శివనేనిగూడెం కౌన్సిలర్ నాగిళ్ల సుధాకర్ అలియాస్ కావేరి కాంగ్రెస్ పార్టీలో చేరారు. స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ వేముల వీరేశం సూచన మేరకు బుధవారం పట్టణంలోని లక్ష్మి గార్డెన్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో తన అనుచరులు, కలిసి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పోకల దేవదాస్, మున్సిపల్ చైర్‌పర్సన్ పందిరి గీతా రమేష్ కౌన్సిలర్ నాగిళ్ల సుధాకర్‌తో పాటు ఇతరులకు పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల నేపథ్యంలో వివిధ పార్టీలకు చెందిన పలువురు కాంగ్రెస్‌లో చేరుతున్నారని తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం, సన్నబియ్యం పంపిణీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్లు, రేషన్ కార్డులు తదితర కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు. కాంగ్రెస్‌లో చేరిన కౌన్సిలర్ నాగిళ్ల సుధాకర్ మాట్లాడుతూ శివనేనిగూడెంలో ప్రజలు ఎదుర్కొంటున్న డంపింగ్ యార్డు సమస్యతో పాటు ఐడియల్ కంపెనీ కారణంగా ఏర్పడుతున్న ఇబ్బందుల పరిష్కారానికి కృషి చేయాలనే ఉద్దేశంతో పార్టీలో చేరినట్లు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి ఓట్లు వేసి గెలిపించిన వార్డు ప్రజలకు బాధ్యతగా ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య, పట్టణ అధ్యక్షుడు ఎద్దులపురి కృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ గుండెబోయిన శ్రీలక్ష్మి సైదులు, కౌన్సిలర్లు ఏర్పుల పరమేష్, దేశపాక లత రాజేష్, జెరిపోతుల సత్యనారాయణ, గాలి యాదమ్మ, జిల్లా నాయకుడు పాటి నర్సిరెడ్డి, కోఆప్షన్ సభ్యులు బెల్లి సత్తయ్య, ఎస్కే షబానా, ఎస్కే ఇమ్రాన్, నాయకులు పాటి మాధవరెడ్డి, ఎస్కే ఇబ్రహీం, సిలివేరు శేఖర్, దాసరి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## చండూరు టౌన్ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ

**--పార్టీ బలోపేతమే లక్ష్యంగా నూతన కార్యవర్గం నియామకం**

అక్షరకలం, చండూరు

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సూచనలతో టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఐతరాజు మల్లేష్‌తో సంప్రదింపుల అనంతరం చండూరు టౌన్ కాంగ్రెస్ నూతన కమిటీని ఏర్పాటు చేశారు. డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత నూతన కమిటీకి ఆమోదం తెలిపారు.ఉపాధ్యక్షులుగా నల్ల కృష్ణయ్య, బెల్లంకొండ శేఖర్, ప్రధాన కార్యదర్శులుగా రామస్వామి వెంకటేశ్వర్లు, రామగిరి సర్వేశ్, సంగెపు శ్రీనివాసులు, బుషిపాక సురేష్‌లను నియమించారు. కార్యదర్శులుగా కల్లెట్ల వేణు, చెరిపల్లి రాము, కారింగు యాదయ్య, సంగెపు సురేష్, బొల్లా జనార్ధన్, మారగొని రామచంద్రంలతో పాటు కార్యవర్గ సభ్యులను ఎంపిక చేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాసులు, వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు కోడి గిరిబాబు, పున్న ధర్మేందర్, బీమనపల్లి శేఖర్, కారింగు రామూర్తి, పన్నాల లింగయ్య తదితరులు నూతన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు.నూతన కమిటీ సభ్యులు పార్టీ బలోపేతంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత పిలుపునిచ్చారు.

# లక్ష్యంపై దృష్టి పెట్టండి.. ఉద్యోగాలు సాధించండి

**--ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు కలెక్టర్, ఎస్పీ దిశా నిర్దేశం**

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**





ఎస్ఐ, పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతీ యువకులకు నల్గొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో నిర్వహిస్తున్న ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న యువతీ యువకులకు ఉద్యోగ సాధనకు అవసరమైన పలు సూచనలు చేస్తూ దిశా నిర్దేశం చేశారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎస్ఐ, పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలను లక్ష్యంగా పెట్టుకున్న నిరుద్యోగ యువతకు ఉచితంగా శిక్షణ అందించడం అభినందనీయమని అన్నారు. పోటీ పరీక్షల్లో విజయం సాధించాలంటే లక్ష్యంపై పూర్తి దృష్టి పెట్టడంతో పాటు క్రమశిక్షణతో చదువుకోవాలని సూచించారు. శిక్షణలో అందించే బోధనను శ్రద్ధగా వినడంతో పాటు, ప్రతిరోజూ స్వయంగా చదువుకునేందుకు సమయాన్ని కేటాయించాలని తెలిపారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ మాట్లాడుతూ ఎస్ఐ, పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతీ యువకులకు ఈ ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ గారి సహకారంతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి అవసరమైన సహకారం, ప్రోత్సాహం అందిస్తున్న జిల్లా కలెక్టర్ గారికి పోలీస్ శాఖ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ శిక్షణ కేంద్రంలో సుమారు 350 మంది యువతీ యువకులకు 45 రోజుల పాటు ఉచితంగా శిక్షణ అందించనున్నట్లు ఎస్పీ తెలిపారు. ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం నిర్వహించే రాత పరీక్షలతో పాటు ఉద్యోగ ఎంపిక ప్రక్రియలోని వివిధ దశలను దృష్టిలో ఉంచుకొని అభ్యర్థులు సమగ్రంగా సిద్ధం కావాలని సూచించారు.పోటీ పరీక్షల్లో విజయం సాధించడానికి కేవలం శిక్షణ తరగతులకు హాజరు కావడం మాత్రమే కాకుండా, ప్రతిరోజూ క్రమం తప్పకుండా చదవడం, గత ప్రశ్నపత్రాలను పరిశీలించడం, మాక్ టెస్టులు రాయడం, సమయపాలన పాటించడం ఎంతో ముఖ్యమని ఎస్పీ తెలిపారు. శిక్షణ సమయంలో తమకు వచ్చే సందేహాలను వెంటనే శిక్షకులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు. “మీ భవిష్యత్తును మార్చుకునేందుకు ఈ ఉచిత శిక్షణ ఒక మంచి అవకాశంగా భావించాలి. 45 రోజుల శిక్షణను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొని, క్రమశిక్షణతో, పట్టుదలతో చదివి అనుకున్న లక్ష్యాన్ని సాధించాలి. ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖలో ఉద్యోగం సాధించాలనే సంకల్పంతో ముందుకు సాగాలి” అని ఎస్పీ యువతీ యువకులకు సూచించారు.యువత తమ లక్ష్య సాధనకు ఆటంకం కలిగించే అనవసర విషయాలకు దూరంగా ఉండాలని, మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియాను అవసరమైన మేరకే ఉపయోగించాలని సూచించారు. శారీరక దృఢత్వానికి కూడా ప్రాధాన్యత ఇస్తూ ప్రతిరోజూ వ్యాయామం, పరుగు వంటి శారీరక శిక్షణలో పాల్గొనాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ శిక్షణ తరగతులను పరిశీలించి అభ్యర్థులతో మాట్లాడారు. శిక్షణలో అందుతున్న బోధన, అభ్యర్థులకు కల్పిస్తున్న సదుపాయాలు, శిక్షణా విధానం తదితర అంశాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు.జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అందిస్తున్న ఈ ఉచిత శిక్షణ ద్వారా నిరుద్యోగ యువతీ యువకులు ఎస్ఐ, పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలను సాధించి తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని అధికారులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రమేష్, డిటిసి డిఎస్పీ నగేష్, ఎస్బి సీఐ నాగరాజు, సీఐ కరుణాకర్,ఆర్.ఐ లు సంతోష్, హరిబాబు, ఎస్ఐ లు, సిబ్బంది, శిక్షణ పొందుతున్న సుమారు 350 మంది యువతీ యువకులు పాల్గొన్నారు.

## పంచాయతీరాజ్ శాఖ పటిష్టతే లక్ష్యం

**-- దాన కిషోర్‌తో జెడ్పీ సీఈఓల భేటీ**

**అక్షరకలం నల్గొండ**



పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖను మరింత పటిష్ట పరిచేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక చీఫ్ సెక్రటరీ దాన కిషోర్ ను కోరినట్లు రాష్ట్ర సీఈవో, డిప్యూటీ సీఈఓ ల అసోసియేషన్ అధ్యక్షుడు,జిల్లా జెడ్పి సి ఈ ఓ ప్రేమ్ కరణ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు బుధవారం
ఇటీవల నూతనంగా ఎంపికైన సీఈఓ, డిప్యూటీ సీఈఓల అసోసియేషన్ ఆధ్వర్యంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ దాన కిషోర్ ను హైదరాబాదులోని ఆయన చాంబర్లో కలిసి పుష్పగుచ్చం అందజేసి ఆయనను శాలువాతో సన్మానించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖను మరింత బలోపేతం చేయాలని కోరినట్లు చెప్పారు.

## బీసీ-ఏ కోసం కదం తొక్కిన ముదిరాజులు

**బీసీ-డీ నుంచి బీసీ-ఏలోకి చేర్చాలని డిమాండ్**

**జిన్నారం తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ**

**ఆర్ఐకి వినతిపత్రం సమర్పించిన ముదిరాజ్ నాయకులు**

**అక్షర కలం, అందోలు:**





ముదిరాజులను బీసీ-డీ నుంచి బీసీ-ఏ కేటగిరీలోకి చేర్చాలని డిమాండ్ చేస్తూ సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలోని జిన్నారం మండల ముదిరాజులు కదం తొక్కారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ముదిరాజ్ సంఘాల నాయకులు, ప్రతినిధులు భారీగా తరలివచ్చి జిన్నారంలో ర్యాలీ నిర్వహించారు.

హక్కుల సాధన కోసం భారీ ప్రదర్శన:

జిన్నారం మండలంలోని అన్ని గ్రామాల ముదిరాజ్ సంఘాల నాయకులు, సభ్యులు ఒకచోట చేరి బీసీ-ఏ డిమాండ్‌పై నినదించారు. భారీ ర్యాలీగా జిన్నారం తహసీల్దార్ కార్యాలయం వరకు చేరుకుని తమ నిరసనను వ్యక్తం చేశారు. ముదిరాజులను బీసీ-డీ నుంచి బీసీ-ఏలోకి చేర్చి తగిన న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ర్యాలీ అనంతరం ముదిరాజ్ నాయకులు జిన్నారం తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ శ్రీనివాస్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ముదిరాజుల ప్రధాన డిమాండ్‌ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లాలని కోరారు. ఆర్ఐ శ్రీనివాస్ స్పందిస్తూ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ముదిరాజుల డిమాండ్‌పై సంబంధిత అధికారులకు నివేదిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ-ఏ జేఏసీ రాష్ట్ర చైర్మన్ గుండ్లపల్లి శ్రీనివాస్, బాలు గారి నర్సింలు, ముదిరాజ్ సంక్షేమ సమితి ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర అడ్వైజర్ రవి, మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు నారబోయిన శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు గంగు రమేష్, తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ పోరాట సమితి మండల అధ్యక్షుడు సుంకరబోయిన మహేష్ అలాగే ముదిరాజ్ నాయకులు నరసింగరావు, మల్లేష్, వీర్నాల సత్యనారాయణ, మాణిక్యం, బాల్ రాజ్, వెంకటేష్‌తో పాటు వివిధ గ్రామాల ముదిరాజ్ సంఘాల అధ్యక్షులు, కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

## యుటిఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులుగా సూర్యప్రకాష్,ప్రేమయ్య..




తుంగతుర్తి అక్టోబర్ 07 (అక్షర కలం)

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్( టీఎస్ యూటీఎఫ్)తుంగతుర్తి మండల నూతన అధ్యక్ష కార్యదర్శులుగా మందడి సూర్యప్రకాష్,పాలవెల్లి ప్రేమయ్యలు ఎన్నికయ్యారు.బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో మల్లెపాక రవీందర్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన యుటిఎఫ్ మండల మహాసభలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఎన్నికల నిర్వాహకులుగా జిల్లా అధ్యక్షులు సోంబాబు,జిల్లా కన్వీనర్ వెలుగు రమేష్ వ్యవహరించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం,వారి హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడే అగ్రగామి సంఘం యూటీఎఫ్ నే అన్నారు.కేవలం ఉపాధ్యాయుల సంక్షేమమే కాకుండా,విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్య అందాలని,ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడుకోవాలని నిరంతరం యుటిఎఫ్ కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు మిట్టగడుపుల రమేష్,భీవనపల్లి శ్రీనివాస్,పాలకుర్తి ఎల్లయ్య,గణేష్ తో పాటు పలువురు మండల నాయకులు పాల్గొన్నారు.

## పారిస్ ఒప్పంద అమలును వేగవంతం చేయాలి: భూపేంద్ర యాదవ్

వాతావరణ మార్పుల సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవాలంటే ప్రపంచ దేశాలు తమ ముందస్తు నిబద్ధతలను చిత్తశుద్ధితో నెరవేర్చడంతో పాటు పారిస్ ఒప్పంద కార్యాచరణ అమలును మరింత వేగవంతం చేయాలని కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్ పిలుపునిచ్చారు. ఆస్ట్రేలియా, ఫిజీ, తువాలు సంయుక్తంగా ఫిజీలో నిర్వహించిన ఐక్యరాజ్యసమితి వాతావరణ మార్పుల సదస్సు ముందస్తు కాప్-31 సన్నాహక సమావేశంలో భారత ప్రతినిధి బృందానికి ఆయన నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా కాప్-31 ప్రాధాన్యతలపై జరిగిన ప్లీనరీ సమావేశంలో ప్రసంగిస్తూ, తీవ్రమైన వాతావరణ ప్రతికూలతలను ధైర్యంగా ఎదుర్కొంటూ ప్రపంచానికి స్ఫూర్తిగా నిలుస్తున్న తువాలు ప్రజల సంకల్పాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.యూఎన్ఎఫ్‌సీసీసీ, పారిస్ ఒప్పందం పరిధిలో భూతాపోన్నతిని 1.5 డిగ్రీల సెల్సియస్‌కు పరిమితం చేయాలనే దీర్ఘకాలిక లక్ష్యాలు ఇప్పటికే నిర్దేశించబడ్డాయని, అయితే ఆ ఆకాంక్షలను వాస్తవ రూపంలోకి తేవడానికి తగిన అమలు సాధనాలు, వనరులు అత్యంత కీలకమని మంత్రి స్పష్టం చేశారు. ఆధునిక విజ్ఞాన శాస్త్రం, స్థానిక సంప్రదాయ జ్ఞానం మధ్య సమన్వయం సాధించడంతో పాటు మానవ ప్రవర్తన, వనరుల లభ్యత మరియు క్షేత్రస్థాయి అవసరాల మధ్య ఉన్న అంతరాలను గుర్తించి వాటిపై అంతర్జాతీయ ఏకాభిప్రాయం తీసుకురావాల్సిన బాధ్యత కాప్-31పై ఉందని పేర్కొన్నారు.ప్రపంచ దేశాల నుంచి ఆశించే ప్రధాన నిర్ణయం కేవలం చర్చలకే పరిమితం కాకుండా తమ హామీలను నిజాయతీగా నెరవేర్చడమేనని భూపేంద్ర యాదవ్ తేల్చిచెప్పారు. అత్యధిక ప్రభావం చూపే కర్బన ఉద్గారాల నియంత్రణ, పెద్ద ఎత్తున సాంకేతిక అనుసరణ, సామర్థ్య పెంపు వంటి విభాగాల్లో విజయవంతమైన విధానాలను పరస్పరం పంచుకోవడం ద్వారా క్షేత్రస్థాయిలో ఆశించిన ఫలితాలను సాధించవచ్చని సూచించారు. నవంబర్‌లో తుర్కియేలోని అంటాల్యా లో జరగనున్న కాప్-31 సదస్సు విజయాన్ని కేవలం కొత్త ప్రకటనలు, తీర్మానాల ఆధారంగా కాకుండా, అమలు ఎంత వేగవంతమైంది మరియు అవసరమైన వర్గాలకు ఎంత మేర చేయూత లభించిందనే ప్రాతిపదికన మాత్రమే అంచనా వేయాలని ఆయన స్పష్టం చేశారు.

## ఈ నెల 23న వర్చువల్ విధానంలో రాష్ట్ర స్థాయి 'డాక్ అదాలత్'

తెలంగాణ సర్కిల్ తపాలా విభాగంలో వినియోగదారుల సేవలకు సంబంధించిన సమస్యలు, ఫిర్యాదుల పరిష్కారానికి ఈ నెల 23వ తేదీన రాష్ట్ర స్థాయి 'డాక్ అదాలత్' నిర్వహించనున్నట్లు తపాలా శాఖ అధికారికంగా ప్రకటించింది. హైదరాబాద్‌లోని చీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్ (తెలంగాణ సర్కిల్) ఆధ్వర్యంలో వర్చువల్ (ఆన్‌లైన్) విధానంలో ఈ అదాలత్ జరగనుంది. అక్టోబర్ 23వ తేదీ మధ్యాహ్నం 12:00 గంటలకు ప్రారంభమయ్యే ఈ వర్చువల్ సమావేశంలో వినియోగదారుల సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి పరిష్కరిస్తారు.ఈ డాక్ అదాలత్‌లో కేవలం ఇండియా పోస్ట్ కస్టమర్ సర్వీసులకు సంబంధించిన ప్రజా ఫిర్యాదులను మాత్రమే స్వీకరిస్తారని అధికారులు స్పష్టం చేశారు. తపాలా శాఖ ఉద్యోగుల సర్వీస్ వ్యవహారాలు, సిబ్బంది సమస్యలు, అలాగే వివిధ న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న న్యాయ వివాదాలకు సంబంధించిన అంశాలను డాక్ అదాలత్‌లో ఎట్టి పరిస్థితుల్లోనూ పరిగణనలోకి తీసుకోబోమని తేల్చిచెప్పారు.తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా తపాలా సేవలకు సంబంధించి సమస్యలు ఉన్న వినియోగదారులు తమ ఫిర్యాదులను ఆఫ్‌లైన్ లేదా ఆన్‌లైన్ ఏదో ఒక పద్ధతిలో మాత్రమే పంపాల్సి ఉంటుంది. పోస్టు ద్వారా పంపాలనుకునే వారు ఫిర్యాదును స్పష్టంగా రాసి, కవరుపై తప్పనిసరిగా డాక్ అదాలత్ అని పెద్ద అక్షరాలతో పేర్కొనాలి. దరఖాస్తుదారులు తమ ఫిర్యాదు పత్రంతో పాటు మొబైల్ నంబర్, ఈ-మెయిల్ ఐడీ, చిరునామా వివరాలను తప్పనిసరిగా జతచేసి, ఎస్. విజయ జ్యోతి, అసిస్టెంట్ డైరెక్టర్ (సి.ఎస్), చీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్ కార్యాలయం, తెలంగాణ సర్కిల్, హైదరాబాద్ - 500001" చిరునామాకు ఈ నెల 14వ తేదీలోపు చేరేలా పంపాలని సూచించారు.ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేయాలనుకునే వారుఈ-మెయిల్ ఐడీకి తమ సమస్యను పంపవచ్చని తెలిపారు. ఈ-మెయిల్ సబ్జెక్ట్ లేదా బాడీలోని మొదటి లైన్‌లో తప్పనిసరిగా హెడ్డింగ్ డాక్ అదాలత్ పేర్కొనాలని, అక్టోబర్ 14వ తేదీ సాయంత్రం 5:45 గంటలలోగా ఈ-మెయిల్ చేరాలని స్పష్టం చేశారు.ఫిర్యాదుదారులు వర్చువల్ సమావేశంలో పాల్గొనేందుకు సంబంధించిన వెబ్ లింక్‌ను వారి రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ లేదా ఈ-మెయిల్ ఐడీకి త్వరలోనే పంపుతామని అసిస్టెంట్ డైరెక్టర్ (సి.ఎస్) ఎస్. విజయ జ్యోతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## రామంచ అభివృద్ధికి పెద్దపీట

'పల్లె పల్లెకు పొన్నమన్న' కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలోని రామంచ గ్రామంలో "పల్లె పల్లెకు పొన్నమన్న -- పల్లె పల్లెలో ప్రజా పాలన" కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విస్తృతంగా పర్యటించి, స్థానిక ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజల నుంచి సమస్యలపై వినతులు స్వీకరించి, సంబంధిత అధికారులతో అక్కడికక్కడే మాట్లాడి వాటి పరిష్కారానికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగింది. అనంతరం గ్రామ స్వయం సహాయక మహిళా సంఘాలకు రూ.40 లక్షల బ్యాంకు లింకేజీ రుణాల చెక్కులను పంపిణీ చేయడం జరిగింది.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రామంచ గ్రామ సమగ్ర పురోగతిని దృష్టిలో ఉంచుకుని ఇప్పటివరకు రూ.5.24 కోట్ల వ్యయంతో వివిధ సంక్షేమ, మౌలిక అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా చేపట్టడం జరిగింది.

# మద్దతు ధరకు పత్తి కొనుగోలుకు సిద్ధం కావాలి-జిల్లా కలెక్టర్ చంద్ర శేఖర్

-- 3.56 లక్షల మెట్రిక్ టన్నుల పత్తి దిగుబడి అంచనా

...10 సిసిఐ కేంద్రాల ఏర్పాటు

-- రైతులకు లాభం చేకూరేలా చర్యలు తీసుకోండి

--అధికారులకు, జిన్నింగ్ మిల్లర్లకు కలెక్టర్ ఆదేశం

--ట్రాన్స్‌పోర్ట్ పేరుతో డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం




ప్రభుత్వ ఆదేశాల మేరకు 2026 - 27 సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు పత్తిని కొనుగోలు చేసేందుకు సంసిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బి.చంద్ర శేఖర్ మార్కెటింగ్, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు. 2026- 27 పత్తి మద్దతు ధర సేకరణపై బుధవారం ఆయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ ఖరీఫ్ లో జిల్లాలో సుమారు 5 లక్షల 93,795 ఎకరాలలో పత్తి సాగు అవ్వగా, 3 లక్షల 56 వేల 257 మెట్రిక్ టన్నుల పత్తి మార్కెట్ కి వచ్చే అవకాశం ఉన్నట్లు వ్యవసాయ అధికారు లు సమర్పించడం జరిగిందని, అందుకు తగ్గట్టుగా పత్తి కొనుగోలుకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పత్తి కొనుగోలుకు జిల్లాలో 26 జిన్నింగ్ మిల్లులు ఉండగా, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో 10 పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం పత్తికి సిసిఐ ద్వారా క్వింటాలుకు 8667 రూపాయల మద్దతు ధరను ప్రకటించింది. తేమశాతం 8 వరకు ఉంటే ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర వస్తుందని తెలిపారు. ఎల్ నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పత్తి రైతులు ఇబ్బందులు పడకుండా కిసాన్ కపాస్ యాప్, అలాగే పత్తి మద్దతు ధర పొందేందుకు నాణ్యత ప్రమాణాల పై విస్తృత ప్రచారం కల్పించాలని, వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా పత్తి పండించిన ప్రతి రైతుకు పై విషయాలతో పాటు, పత్తి కొనుగోలు కేంద్రాల వివరాలు, పత్తిని కొనుగోలు చేసే రోజులు, సెలవు రోజుల వివరాలన్నింటినీ ముందుగానే తెలియజేయాలని, ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద ముందుగానే నెల రోజుల షెడ్యూల్ ను, అలాగే మద్దతు ధర వివరాలు, తేమశాతం తదితర వివరాలన్నింటినీ ఫ్లెక్సీ రూపంలో ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిన్నింగ్ మిల్లుల యజమానులు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు మించి ప్రైవేట్ గా పత్తిని కొనుగోలు చేసి రైతులకు లాభం చేకూర్చాలని, ఎల్ నినో పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని మానవతా దృక్పథంతో రైతులకు సహకరించాలని, అదేవిధంగా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కూడా పత్తి కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కలెక్టర్ కోరారు.

అన్ని పత్తి కొనుగోలు కేంద్రాలలో అవసరమైన సౌకర్యాలు కల్పించాలని, ముఖ్యంగా టాయిలెట్లు, తాగునీరు, రైతులు వేచి ఉండేందుకు నీడ, అవసరమైతే రాత్రి సమయంలో గడిపేందుకు వసతి, మైకు ఏర్పాటు చేయాలని, ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద పోలీస్ పికటింగ్ ,సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పత్తి అమ్మిన రైతులకు తక్షణమే చెల్లింపులు చేసేలా సిసిఐ అధికారులు చర్యలు తీసుకోవాలని, పత్తి కొనుగోలు ముగిసే వరకు మార్కెటింగ్ శాఖ సెక్రెటరీలు, సిబ్బందికి ఎలాంటి సెలవులు మంజూరు చేయడం జరగదని కలెక్టర్ వెల్లడించారు. కపస్ కిసాన్ ఆప్ ,పత్తి కొనుగోలు నాణ్యత ప్రమాణాలపై ఈనెల 8న జిల్లాలోని ఏఈఓ లకు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారిని ఆదేశించారు . పత్తి కొనుగోలు కేంద్రాలలో సీసీఐతో పాటు, జిన్నింగ్ మిల్ యజమానులు తేమశాతం వచ్చిన వెంటనే పత్తిని కొనుగోలు చేసేలా చూడాలని ,ఈ సంవత్సరం ఎల్ నినోవల్ల ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్న దృష్ట్యా తేమతో ఎలాంటి ఇబ్బంది ఉండదని, ప్రతి రెండు రోజులకు ఒకసారి తేమను తనిఖీ చేసేలా ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. పత్తి జిన్నింగ్ మిల్లుల యజమానులు మాట్లాడుతూ పత్తి స్లాట్ బుకింగ్ లో సమస్యలు ఉన్నాయని ,జిన్నింగ్ మిల్లుల సామర్థ్యాన్ని బట్టి మిల్లులకు పత్తిని కేటాయించాలని, డిండి, చారగొండ ప్రాంతంలో ట్రాన్స్‌పోర్ట్ పేరుతో స్థానికులు కొందరు డబ్బులు వసూలు చేస్తున్నారని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, జిల్లా కలెక్టర్ స్పందిస్తూ ఎవరైనా ట్రాన్స్‌పోర్ట్ పేరుతో మిల్లర్లు, వాహనదారులు, రైతులనుండి డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకొంటామని, ఈ విషయంపై ప్రత్యక్షంగా తనిఖీ చేసి వివరాలు సమర్పించాలని జిల్లా ట్రాన్స్‌పోర్ట్ అధికారిని ఆదేశించారు. స్థానిక పోలీస్ అధికారులు కూడా ఈ విషయంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని చెప్పారు. పత్తి కొనుగోలుకు గాను ప్రభుత్వ ఆదేశాల మేరకు స్థానిక తహసిల్దార్ ,మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి, పోలీసు సబ్ ఇన్స్పెక్టర్, మార్కెటింగ్ సెక్రటరీ, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రతినిధి, అలాగే రైతుల తరపున ఒకరితో తక్షణమే స్థానిక కమిటీలను ఏర్పాటు చేయాలని, ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద రెండు రోజుల్లో సమావేశాలు నిర్వహించి కపాస్ కిసాన్ ఆప్ ,పత్తి నాణ్యత ప్రమాణాలపై పత్తి రైతులకు తెలియజేయాలని, కొనుగోలు కేంద్రాలు లేని చోట తహసిల్దార్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, అడిషనల్ ఎస్పీ రమేష్ , సిసిఐ అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ దిలీప్ ,మార్కెటింగ్ శాఖ ఏడి ఛాయాదేవి, జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్, జిన్నింగ్ మిల్లుల యజమానులు, మార్కెటింగ్, లీగల్ మెట్రాలజీ, ఫైర్, ట్రాన్స్‌పోర్ట్ శాఖల అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ... ప్రభుత్వం రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయాలి

అందుకు మంత్రి పొంగులేటి చొరవ తీసుకోవాలి

వేతనాలు, హక్కులు, సంక్షేమ పథకాల అమలు కోసం జేఏసీ ఏర్పాటు

డెస్క్ జర్నలిస్టుల సమస్యలపై యూనియన్ ప్రత్యేక దృష్టి

కాలానికి అనుగుణంగా జర్నలిస్టులు ఏఐపై పట్టు సాధించాలి

వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు రాణా ప్రతాప్

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం: జర్నలిస్టుల సమస్యలపై చర్చించి పరిష్కరించేందుకు అన్ని జర్నలిస్టు సంఘాలతో కలిపి హైదారాబాద్ లో ఒక రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయాలని వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు రాణా ప్రతాప్ తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. ఇందుకు రాష్ట్ర పౌర సంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తక్షణమే రాష్ట్రంలోని జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంతో పాటు వారికి అవసరమైన సంక్షేమ పథకాలను అమలు చేయక పోతే, జర్నలిస్టుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. బుధవారం ఖమ్మంలోని టీటీడీసీ బిల్డింగ్ లో డబ్ల్యూజేఐ ఖమ్మం జిల్లా కన్వీనర్ గంటెల ఆనంద్ అధ్యక్షతన ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల యూనియన్ ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాణా ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాబోవు రోజుల్లో జర్నలిస్టుల సమస్యలపై పోరాడేందుకు అన్ని జర్నలిస్టు సంఘాలతో కలిపి జేఏసీ ఏర్పాటు చేయబోతున్నట్లు చెప్పారు. ఇది కేవలం రాష్ట్రానికే పరిమితం కాదని, దేశవ్యాప్తంగా వివిధ జర్నలిస్టు సంఘాలను ఒకే వేదికపైకి తీసుకొచ్చి ఐక్య పోరాటాలు సాగిస్తామన్నారు. జర్నలిస్టులకు చట్ట బద్ధంగా దక్కాల్సిన వేతనాలు, సంక్షేమ పథకాలు, అక్రిడేషన్లు, హెల్త్ కార్డులు, ఇండ్ల స్థలాలు, హక్కుల సాధన కోసం డబ్ల్యూజేఐ ఆధ్వర్యంలో కూడా నిరంతర పోరాటాలు సాగిస్తామన్నారు. ఈ రంగంలో పని చేస్తున్న వేలాది మంది జర్నలిస్టులు కనీస వేతనాలు, భద్రత లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పత్రికా యాజమాన్యాలు కనీస వేతనాలు కూడా చెల్లించకుండా జర్నలిస్టులతో వెట్టి చాకిరీ చేయించుకోవడం దారుణమని, జర్నలిస్టులకు న్యాయంగా దక్కాల్సిన వేతనాలు, ఇతర సదుపాయాల కోసం యాజమాన్యాలపై రాజీలేని పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ప్రత్యేకించి డెస్క్ జర్నలిస్టుల సమస్యలపై కూడా తమ సంఘం దృష్టి సారిస్తుందన్నారు. ప్రభుత్వ పరంగా జర్నలిస్టులకు అమలుకావాల్సిన సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయించేందుకు సంఘం కృషి చేస్తుందని పేర్కొన్నారు. జర్నలిస్టుల ఆర్థిక స్వావలంబనే లక్ష్యంగా వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా పని చేస్తూ, దేశ వ్యాప్తంగా ఉద్యమాలు నిర్మిస్తోందని తెలిపారు. ప్రస్తుతం జర్నలిజంలో వేగంగా మార్పులు చోటుచేసుకుంటున్నాయని, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోక పోతే జర్నలిస్టులు వెనుకబడే ప్రమాదం ఉందని రాణా ప్రతాప్ హెచ్చరించారు. ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై ప్రతి జర్నలిస్టు అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఏఐ సాయంతో వార్తలను రూపొందించే విధానాలు, వార్తా రచనలో సాంకేతికతను వినియోగించుకునే పద్ధతులను ఆయన వివరించారు.

సంఘాన్ని మరింత విస్తరించాలి: రాష్ట్ర కార్యదర్శి ఎన్.ఎస్ రావు

డబ్ల్యూజేఐ రాష్ట్ర కార్యదర్శి నారా సుబ్రమణ్యేశ్వర రావు (ఎన్.ఎస్ రావు) మాట్లాడుతూ రానున్న ఒకటటీ, రెండు నెలల్లో యూనియన్ ను మరింత ముందుకు తీసుకుపోవాల్సిన అవసరం వుందన్నారు. అందుకు ప్రతి సభ్యుడు కృషి చేయాలని, సభ్యత్వాల నమోదును పెంచాలని కోరారు. అలాగే, ఎప్పటికప్పుడు స్థానిక జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి పోరాటాలు సాగించాలని పిలుపు నిచ్చారు. పోరాటాల ద్వారానే సంఘం బలోపేతమవుతుందని, ఆ దిశగా ప్రతి జిల్లాలో కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని సూచించారు. అనంతరం డబ్ల్యూజేఐ సభ్యులకు డిజిటల్ గుర్తింపు కార్డులను అందజేసి, సీనియర్ జర్నలిస్టులను సన్మానించారు. ఈ సమావేశంలో మహబూబాబాద్ డబ్ల్యూజేఐ జిల్లా కన్వీనర్ హెచ్. రామకృష్ణా రెడ్డి, టీజేఏ ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షులు మణి కుమార్, డబ్ల్యూజేఐ ఖమ్మం జిల్లా కోకన్వీనర్లు ఎం.ఏ అన్సార్ పాషా, ఎన్. రామకృష్ణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోకన్వీనర్ కోలే దామోదర్, ఖమ్మం అసెంబ్లీ నియోజక వర్గ ఇంచార్జి కె. కళ్యాణ్ చక్రవర్తి, వివిధ జిల్లాల నాయకులు జాబిశెట్టి కుటుంబ రావు, గోగుల నారాయణ రావు, కట్టెకోల చిన నరసయ్య, మోడెపల్లి కిరణ్, ఏనిగండ్ల శ్రీనివాస్, నల్లా జగన్ రెడ్డి, జానీ, వేర్పుల సాగర్, పొనకంటి ఉపేందర్, బొడ్డుపల్లి రవీందర్, పసుపులేటి ఉపేందర్, వుల్లోజి హరీష్, శ్రీనివాస చారి తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 07:**

విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం సకాలంలో పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య తెలిపారు. బుధవారం జిల్లాలోని జైపూర్ మండలం ఇందారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీపతి బాపు రావు, మండల విద్యాధికారి, గ్రామ సర్పంచ్ ఫయాజ్ లతో కలిసి సందర్శించి పాఠశాలలోని తరగతి గదులు, రిజిస్టర్లను తనిఖీ చేసి పాఠశాలలో నిర్వహిస్తున్న సమ్మేటివ్ అసెస్మెంట్ పరీక్ష తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య మాట్లాడుతూ, విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాన్ని అంచనా వేసే పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. విద్యార్థులకు పాఠ్యాంశాలు సులభంగా అర్థమయ్యే విధంగా బోధించాలని, ప్రతి విద్యార్థి విద్యా పురోగతిపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు. తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, వారికి ప్రత్యేక బోధన అందిస్తూ విద్యా ప్రమాణాలను మెరుగుపరచాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను పర్యవేక్షించాలని, ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పౌష్టికాహారం సకాలంలో అందేలా సంబంధిత అధికారులు, సిబ్బంది చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# ప్రకటించిన డిఏల జీవో జారీ చేసి వెంటనే పిఆర్సిని ప్రకటించాలి...




**వీణవంక, అక్టోబర్ 7 ( అక్షర కలం ):**

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ సభ్యత్వ అభియాన్ లో భాగంగా వీణవంక మండలంలోని బేతిగల్, వీణవంక, రెడ్డిపల్లి, గన్ముకుల, గంగారం, చల్లూరు, మామిడాలపల్లి, బొంతుపల్లి తదితర గ్రామాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తపస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు అన్నమనేని తిరుపతిరావు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయ జేఏసీ నాయకులతో ప్రభుత్వం జరిపిన చర్చలలో భాగంగా ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ప్రకటించిన రెండు డీఏ ల జీవో వెంటనే విడుదల చేయాలని, గత మూడు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న పి ఆర్ సి నివేదిక తెప్పించుకొని 53% ఫిట్మెంట్తో వెంటనే ప్రకటించాలని, మేనిఫెస్టోలో చెప్పిన విధంగా సిపిఎస్ ను రద్దు చేసి ఓ పి ఎస్ ను అమలుపరచాలని, దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని, డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు తక్షణమే పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని, ఆదర్శ గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న వారి వేతనాలను 010 పద్దు కింద చెల్లించి ప్రభుత్వంలో విలీనం చేయాలని, అకడమిక్ కేర్ టేకర్లను నియమించాలని, కేజీబీవీ ఉపాధ్యాయినులకు మినిమం టైమ్ స్కేల్ వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలల, కేజీబీవీ ఆదర్శ పాఠశాలల ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు స్వీకరించడం జరిగింది. ఈ సభ్యత్వ నమోదులో తపస్ వీణవంక మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పోలాడి సత్యనారాయణ రావు, ఆకుల చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షుడు పి రాజేంద్రప్రసాద్, జిల్లా కోశాధికారి ముస్త్యాల సతీష్ కుమార్, కత్తి శ్రీకాంత్,డి రాజశేఖర్, వి రాజమహేందర్ రెడ్డి, ఏ వెంకటేష్,ఏ బాలయ్య, కిషన్ దాస్, బండ వెంకన్న, వి పావని, రమాదేవి,మీరా, బి మాధవరావు, వి శ్రీనివాస్, గుమ్ముల రాజశేఖర్, ఆర్ సదానందం తదితరులు పాల్గొన్నారు...

# ఏడుపాయల వన దుర్గామాతను దర్శించుకున్న...- గవర్నర్ ప్రెస్ సెక్రటరీ మామిండ్ల దశరథం....

**మెదక్, అక్టోబర్ 07(అక్షరకలం)**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ ఏడుపాయల వన దుర్గామాత ఆలయాన్ని మంగళవారం గవర్నర్ ప్రెస్ సెక్రటరీ దశరథం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీస్సులు పొందారు.

ఆలయానికి చేరుకున్న గవర్నర్ ప్రెస్ సెక్రటరీ దశరథానికి ఆలయ ఈఓ మరం వీరేశం, దేవస్థానం సిబ్బంది, ఆలయ పూజారులు ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం ఆలయ అర్చకులు ఆయనకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఏడుపాయల వన దుర్గామాత ఆలయ విశిష్టత, చారిత్రక ప్రాశస్త్యం, పూజా కార్యక్రమాల వివరాలను గవర్నర్ ప్రెస్ సెక్రటరీ దశరథానికి వివరించారు. అనంతరం ఆయన ఆలయ పరిసరాలను పరిశీలించి, అమ్మవారిని దర్శించుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి రామచందర్ రాజు, ఏపీఆర్ఓ బాబు రావు, ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్, ప్రతాప్ రెడ్డి, శివకుమార్ గౌడ్ పాల్గొన్నారు.



# నిర్ణీత గడువులోగా ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేయాలి

## రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి, జిల్లా ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్ యోగితా రాణా

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 07:**



జిల్లాలో చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి, జిల్లా ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్ యోగితా రాణా తెలిపారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి చంద్రయ్య, వి రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతీరామ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధరణి మధుకర్ లతో కలిసి ఎఈఆర్ఓ లు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి, జిల్లా ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్ యోగితా రాణా మాట్లాడుతూ, ఎస్ఐఆర్-2026 లో భాగంగా జిల్లాలో మ్యాపింగ్ కాని, అనమోలీస్ ఓటర్ల సంబంధిత నోటీసులను పూర్తిగా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 3 ఈఆర్ఓలు, 18 ఎఈఆర్ఓలు, అదనంగా కేటాయించబడిన 18 ఎఈఆర్ఓలు ఎస్ఐఆర్ సంబంధిత క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్ ప్రక్రియపై పని చేస్తున్నారని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు 18 సంవత్సరాలు నిండి ఓటు హక్కుకు అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలని, నోటీసులు జారీ అయిన ప్రతి ఒక్కరు సంబంధిత డాక్యుమెంట్లను సమర్పించేలా వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. భారత ఎన్నికల సంఘంచే జారీ చేయబడిన 11 డాక్యుమెంట్లలో నుంచి మాత్రమే సంబంధిత ఓటర్లు డాక్యుమెంట్లు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిర్ణీత సమయంలోగా క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్ ప్రక్రియను పూర్తి చేయాలని, అవసరం మేరకు కుల ధ్రువీకరణ పత్రాలు నిబంధనలు మేరకు అందజేయడం జరిగిందని, ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఫారం 7 ద్వారా అందిన దరఖాస్తులను మరణ ధ్రువీకరణ పత్రం పరిశీలన, సంబంధిత కుటుంబ సభ్యుల ఆమోదం ద్వారా తీసి వేయాలని, అర్హత కలిగిన ఏ ఒక్కరూ కూడా ఓటు హక్కును కోల్పోకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బూత్ స్థాయి ఏజెంట్లకు అవసరమైన సమాచారాన్ని బూత్ స్థాయి అధికారుల ద్వారా అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి, జిల్లా ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్ యోగితా రాణా జిల్లా అదనపు కలెక్టర్లు, జిల్లా రెవెన్యూ అధికారి, మంచిర్యాల రాజస్వ మండల అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ లతో కలిసి ఎఈఆర్ఓ లు, అదనపు ఎఈఆర్ఓ లతో ఎస్ఐఆర్- 2026 ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పూర్తి చేసేందుకు తీసుకోవలసిన చర్యలపై సమీక్ష నిర్వహించారు. బూత్ స్థాయి అధికారులు ఫారం 7 దరఖాస్తుల పరిశీలన విషయంలో రిజిస్టర్ నిర్వహించి సంబంధిత పూర్తి వివరాలు రిజిస్టర్ లో నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కమ్యూనిటీ సర్టిఫికెట్ నిబంధనలను అనుసరించి త్వరితగతిన జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో తరచూ సమావేశాలు ఏర్పాటు చేసి వివరాలు తెలియజేయాలని తెలిపారు. అంతకుముందు జిల్లాకు చేరుకున్న విద్యాశాఖ కార్యదర్శి, జిల్లా ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్ యోగితా రాణా, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు తో కలిసి జైపూర్ మండలం ఇందారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 111, 112 పోలింగ్ కేంద్రాలను సందర్శించి సంబంధిత బూత్ స్థాయి అధికారులను వివరాలు అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల అభివృద్ధికి అందరి సమన్వయంతో కృషి

## రాజకీయాలకు అతీతంగా కలిసి రావాలి

## రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

**మందమర్రి, అక్టోబర్ 07 అక్షర కలం:**

ప్రజా సంక్షేమం, గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలందరూ రాజకీయాలకు అతీతంగా సహకరించాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. బుధవారం మండలం వెంకటాపూర్ గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి ఎస్ఈ బానోత్ రాజన్న, మండల తహశీల్దార్ సతీష్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేశ్వర్, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, గ్రామంలో విద్యుత్ సదుపాయాల విస్తరణ, రహదారుల అభివృద్ధి, పేదలకు సంక్షేమ పథకాల అమలు తదితర కార్యక్రమాలను సమన్వయంతో ముందుకు



తీసుకు వెళ్ళవలసిన అవసరం ఉందని తెలిపారు. గ్రామంలో 33 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు ఎంతో ముఖ్యమైన అభివృద్ధి కార్యక్రమమని, సబ్‌స్టేషన్ ఏర్పాటుకు భూమి కేటాయింపు విషయంలో కొందరు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారని, కొందరు గ్రామస్తులు భూమి విషయమై తమను కలిసి విజ్ఞప్తి చేశారని, గ్రామ ప్రజల భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని అందరి సహకారంతో సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. భవిష్యత్‌లో పెరుగుతున్న విద్యుత్ అవసరాలను ముందుగానే అంచనా వేసి సబ్‌స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నామని, ఈ క్రమంలో సుమారు 3 కోట్ల రూపాయల వ్యయంతో సబ్ స్టేషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అర్హులైన పేద కుటుంబాలకు ఉచిత విద్యుత్ కనెక్షన్లు అందించడంతో పాటు ఉచిత విద్యుత్ పథకాల ద్వారా పేదలపై ఆర్థిక భారం తగ్గిస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద కుటుంబాలకు పక్కా ఇళ్లు నిర్మించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని,. గ్రామంలో 32 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని, అర్హులైన ప్రతి కుటుంబానికి ఇండ్లు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మంజూరైన ఇళ్ల నిర్మాణం ప్రారంభించని లబ్ధిదారులను గుర్తించి, ప్రభుత్వ సహకారంతో ఇండ్ల నిర్మాణం పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. పేద ప్రజలకు సామాజిక భద్రత కల్పించడంలో భాగంగా గ్రామానికి 38 పెన్షన్లు



మంజూరయ్యాయని, అర్హులైన 38 మంది లబ్ధిదారులకు పెన్షన్లు అందనున్నాయని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పేదలకు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు తదితర సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. పిల్లలకు నాణ్యమైన విద్య అందించడం ద్వారా వారు భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి ఎదిగి మంచి ఉద్యోగాలు పొందే అవకాశం ఉంటుందని, రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలలో 10 వేల మంది ఉపాధ్యాయులను నియమించడం జరిగిందని, విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలో సుమారు 100 కోట్ల రూపాయల వ్యయంతో ప్రత్యేక పాఠశాల ఏర్పాటు కానుందని, సిబిఎస్ఈ, రెసిడెన్షియల్ విద్యా సదుపాయాలతో సుమారు 2 వేల 500 మంది విద్యార్థులకు వసతితో కూడిన విద్యా సంస్థ ఏర్పాటు చేసేందుకు చర్యలు కొనసాగుతున్నాయని, ఈ అవకాశాలను స్థానిక విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు 10 లక్షల రూపాయల వరకు కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్య సదుపాయం అందించడం జరుగుతుందని, చికిత్స ఖర్చులు పెరిగిన సందర్భాలలో పేదలపై భారం పడకుండా ముఖ్యమంత్రి సహాయనిది నుండి ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. ప్రజలు చిన్నచిన్న వైద్య అవసరాల కోసం దూర ప్రాంతాలకు వెళ్లవలసిన పరిస్థితి లేకుండా స్థానికంగానే మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. గ్రామాలలో రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని, ఎంఎల్ఎ కాలనీ నుండి ఆర్కె-5 వరకు సుమారు 4.7 కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి 4.85 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందని, రాబోయే రోజులలో గ్రామంలోని అన్ని ప్రాంతాలలో అవసరమైన రహదారులను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామాలలో రాత్రివేళ ప్రజలకు మెరుగైన వెలుతురు, భద్రత కల్పించేందుకు హైమాస్ లైట్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అవసరమైన ప్రాంతాలను గుర్తించి దశలవారీగా హైమాస్ లైట్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. యువతకు స్థానికంగా మాత్రమే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. డ్రైవింగ్ తదితర నైపుణ్యాలు కలిగిన యువత కొంతకాలం అనుభవం సంపాదించడంతో పాటు విదేశీ భాషలను నేర్చుకుంటే మంచి ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని, జర్మన్ భాషలో శిక్షణ అందించి, జర్మనీలో ఉద్యోగ అవకాశాలు కల్పించే కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. ఇప్పటికే సుమారు 70 మంది యువతకు జర్మన్ భాషలో శిక్షణ కొనసాగుతోందని, పలువురు 4 నెలలుగా శిక్షణ పొందుతున్నారని, మరో 3, 4 నెలలలో శిక్షణ పూర్తి చేసిన వారికి జర్మనీలో ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నస్పూర్ మండల కేంద్రంలో జరిగిన రహదారి ప్రమాదంలో మృతి చెందిన వెంకటాపూర్ గ్రామస్థుల మృతికి సంతాపంగా మంత్రి, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు రెండు నిమిషాలు మౌనం పాటించి మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం పట్టణ మున్సిపల్ పరిధిలోని 24 వార్డులకు సంబంధించి సుమారు 15 కోట్ల రూపాయల యుఐడిఎఫ్ నిధులతో 14వ వార్డులో అభివృద్ధి పనులకు మున్సిపల్ కమిషనర్ రాయలింగు తో కలిసి శంకుస్థాపన చేశారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను దశల వారీగా కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సుమారు 40 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని తెలిపారు. పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించేందుకు అమృత్ పథకం ద్వారా ఇంటింటికీ నల్లా కనెక్షన్లు అందించే కార్యక్రమం కొనసాగుతుందని, పట్టణంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచేందుకు సిసి మురుగు కాలువల నిర్మాణానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మందమర్రి పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, త్రాగునీరు, డ్రైనేజీ సదుపాయాలు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.

# తుక్కాపూర్‌లో ఉచిత వైద్య శిబిరం.....

**కొల్చారం, అక్టోబర్ 07(అక్షర కలం)**

మెదక్ జిల్లా కొల్చారం మండలం తుక్కాపూర్ గ్రామంలో బుధవారం గ్రామపంచాయతీ ఆవరణలో తుక్కాపూర్ గ్రామ సర్పంచ్ దొడ్ల ఆంజనేయులు ఆధ్వర్యంలో సింధు హాస్పిటల్ హైటెక్ సిటీ హైదరాబాద్ వారు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ ఆంజనేయులు ప్రారంభించారు. సింధు హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ పర్యవేక్షణలో గైకాలజిస్ట్, కార్డియాలజిస్ట్, బిపి, షుగర్ , గుండె, క్యాన్సర్ వ్యాధులకు పరీక్షలు నిర్వహించారు. అనంతరం పరీక్ష చేయించుకున్న వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ ఆంజనేయులు తో పాటు గ్రామంలోని సుమారు 134 మంది పరీక్షలు చేయించుకున్నారని మార్కెటింగ్ మేనేజర్ తెలిపారు. మెరుగైన చికిత్స అవసరమైన వారిని సింధు హాస్పిటల్ కు రిఫేర్ చేశారు. సింధు ఆసుపత్రి చైర్మన్ బండి పార్థసారథి రెడ్డి ఆధ్వర్యంలో తెల్ల రేషన్ కార్డు ఉన్నవారికి సింధు ఆసుపత్రిలో ఉచిత వైద్యం అందించనున్నట్లు ఆయన తెలిపారు. ఉచిత వైద్య శిబిరం విజయవంతం చేసినందుకు సింధు హాస్పిటల్ వైద్య సిబ్బందికి గ్రామ సర్పంచ్ ఆంజనేయులు, ఉప సర్పంచ్ ఆరె రవీందర్, పంచాయతీ వార్ సభ్యులు గ్రామ ప్రజలు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉప సర్పంచ్ తో పాటు పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్, వార్డ్ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.



# పెద్దతండలో గ్రామ సర్పంచ్ యం. నార్య నాయక్ ఆధ్వర్యంలో పెన్షన్ వెరిఫికేషన్

**జోగులాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి**

మల్దకల్ మండలం పెద్దతండ గ్రామపంచాయతీ పరిధిలో పెన్షన్ వెరిఫికేషన్ కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా డీపీఓ, ఎంపీఓ అధికారులు గ్రామానికి చేరుకుని పెన్షన్ లబ్ధిదారుల వివరాలు, అర్హతలను క్షుణ్ణంగా పరిశీలించారు. లబ్ధిదారుల ఆధార్, ఇతర సంబంధిత వివరాలను పరిశీలిస్తూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పెన్షన్ పథకం ప్రయోజనం అందేలా చర్యలు చేపట్టారు. అనర్హులు పెన్షన్ పొందకుండా, అర్హులైన వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని అధికారులు సూచించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ యం. నార్య నాయక్ అధికారులతో కలిసి పెన్షన్ వెరిఫికేషన్ ప్రక్రియను పరిశీలించారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. గ్రామంలో పెన్షన్‌కు సంబంధించి లబ్ధిదారులకు ఏవైనా సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, సంబంధిత అధికారులు, సిబ్బంది, పెన్షన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955